విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 7, ఫిబ్రవరి 2024 | 8 పేజీలు

తిరుమలకు పాదయాత్ర ప్రారంభించిన వరద

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: టిడిపి నాయకులు వంగల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 300 మంది ప్రొద్దుటూరు నుండి తిరుమల కు చేపట్టిన పాదయాత్రను మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరద రాజు రెడ్డి మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ పాదయాత్ర లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మాజి ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా తిరుమలకు పాదయాత్రగా వంగళ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు టీటీడీ కల్యాణ మండపం నుండి తిరుమల కు పాదయాత్ర చేపట్టడం జరు గుతుందని అన్నారు. తిరుమల వారు చేసే పాదయాత్ర ఎలాంటి విఘ్నాలు లేకుండా సజావుగా సాగేలా వెంకటేశ్వర స్వామిని వేడు కుంటున్నట్లు తెలిపారు. శ్రీవారి దర్శనం చేసుకోవాలనిప్రతి సంవ త్సరం ప్రొద్దు టూరు నుండి తిరుమలకు చేపట్టిన పాద యాత్ర విజయవంతం చేస్తున్న వంగల నారాయణరెడ్డిని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల రాఘవ రెడ్డి, లక్ష్మిపేట గురువిరెడ్డి, తోట మహేశ్వర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురాం రెడ్డి టిడిపి పార్లమెంట్ సెక్రటరీ సిద్ధారెడ్డి నాగమణి రెడ్డి మాజీ పట్టణ అధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఒక్క మాత్రతో నులి పురుగులను నులిమేద్దాం

9న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం- గోడపత్రాల ఆవిష్కరణలో కలెక్టర్

విశాలాంధ్ర -కడప : నులిపురుగులను నులిమేస్తేనే.. పిల్లలను ఆరోగ్య వంతమైన భావిభారత పౌరులుగా తీర్చగలమని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని విసి హాల్ లో "ఈనెల 9న నిర్వహించే జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం" పై.. నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, డిఎంహెచ్ఓ డా. నాగరాజు లతో కలిసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఈ నెల 9వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం చేపట్టడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా.. నులిపురుగులను నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలను అన్ని పాఠశాలలు, జూ.కళాశాలలలో.. విద్యార్థులకు పంపిణీ చేయనున్నారు. ఇందు కోసం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, మున్సిపల్, పంచాయతీ, పట్టణ, గ్రామీణ అభివృద్ధి శాఖా అధికారులను సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కంటికి కనిపించని శత్రువు, ఒంటికి హాని కలిగించే రుధిర పురుగు నులిపురుగు అని.. ఇది మనిషి పేగుల్లో మకాం వేసి రక్తాన్ని పీల్చి పిప్పిచేస్తూ రక్తహీనతను కలిగిస్తుందన్నారు. నులి పురుగులు అదిక శాతం అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నాయని.. అందుకోసం నులిపురుగులను ఒంట్లోకి చేరకుండా, ఒంట్లోకి చేరిన నులి పురుగులను నశింపజేసే చర్యలను సమర్థవంతంగా చేపట్టాలన్నారు. జాతీయ నులి పురుగుల దినం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఈ నెల 9వ తేదీన, 16వ తేదీన నులిపురుగులను నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయాలన్నారు. ఇందు కోసం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈమేరకు మాత్రలను ఇప్పటికే అంగన్వాడీలు, స్కూళ్లు, కళాశాలలకు తరలించారు. అనంతరం నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై.. రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వారు ప్రచురించిన గోడ పత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, జిల్లా విద్యశాఖదికారి రాఘవరెడ్డి, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీలక్ష్మి, ఎస్సి కార్పోరేషన్ ఈడి డా.వెంకట సుబ్బయ్య, ఎస్ఎస్ఏ పివో డా. ప్రభాకర్ రెడ్డి, సాంఘిక సంక్షేమశాఖ డీడీ సరస్వతి, డిఆర్డీఏ, మెప్మా పిడీలు ఆనంద్ నాయక్, సురేష్ కుమార్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్, రిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రమాదేవి, డిసిహెచ్ఎస్ డా.హిమదేవి, అదనపు డిఎంహెచ్ఓ డా. ఉమామహేశ్ కుమార్, డీఐఓ డా. రమేష్, ఆర్బీ ఎస్ పివో, డిపిఎంవో డా. శశిభూషన్ రెడ్డి, మీడియా ఎక్సటెన్షన్ అధికారి డా. భారతి, ఆర్బిఎస్కె ప్రోగ్రాం మేనేజర్ నవీన్ కుమార్, ఆర్బిఎస్కె డిపివో వెంకట రమణ, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమమే ఎంప్లాయిస్ యూనియన్ ధ్యేయం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా వున్న బి.జి.ఆర్ కళ్యాణమండపం నందు ఏపీ పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ డిపో అధ్యక్షులు డి.గోపాల్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ విలీనానికి ముందు ఆర్టీసి ఉద్యోగులకు 2017 నుండి 2020 వరకు చెల్లించాల్సిన మూడు సంవత్సరాలు లీవ్ ఎన్ క్యాష్ మెంటు బకాయిలు ఆర్టీసి ఆర్థిక పరిస్థితి బాగాలేని కారణంగా చెల్లించలేమని మేనేజ్ మెంటు చేతులెత్తేసిందని, కనీసం 2017 పి.ఆర్.సి కి సంబందించిన అరియర్సును ఆర్టీసీ ఉద్యోగులందరికీ ఒకే విడతలో చెల్లించాలని విలీనం సాకుగా చూపి అర్ధంతరంగా నిలిపి వేసిన ఎస్.ఆర్.బి.ఎస్ మరియు ఎస్.బి.టి ట్రస్టులలో పొదుపు చేసుకున్న సిబ్బంది బకాయిలు కూడా వెంటనే అందరికీ చెల్లించాలని డిమాండ్ చేసారు. 2019 సంవత్సరంలో అప్పటి మేనేజింగ్ డైరెక్టర్ గారితో ఉద్యోగుల భద్రత కోసం సాధించుకున్న సర్క్యులర్ 1/2019 రద్దు చేసి ఉద్యోగ భద్రతకు తూట్లు పొడిచారని అన్నారు.25.07.2023న కొత్తగా సర్క్యులర్ 70 మరియు 71 సర్క్యులర్లను జారీ చేసినారు, తద్వారా ఆర్టీసీ ఉద్యోగులలో భయందోళనలు కల్పిస్తున్నారు, వాటిని పునః సమీక్షించి

-4లో

కలగానే మిగిలిన..

30 పడకల ఆసుపత్రి..!

తాయిలాలకే పరిమితమైన హామీలు

ఎన్నికల సమయంలో అభివృద్ధి పాట-తర్వాత శూన్యం

సరైన వైద్యం అందక సుండుపల్లి మండల ప్రజల ఇక్కట్లు

-8లో

పురపాలికలో డీజల్ చోరులు

చేతివాటంతో రూ.లక్షలు స్వాహా- నలుగురికి వాటాలు
చోద్యం చూస్తున్న ఉన్నతాదికారులు- మండిపడుతున్న కౌన్సిలర్లు

విశాలాంధ్ర- యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పురపాలిక లో కొంతమంది అధికారులు, సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తూ డీజల్ బిల్లులలో నిధులు సొంతం చేసుకుంటు న్నారన్న బలమైన ఆరోపణల నేపథ్యంలోనే కొంత మంది కౌన్సిలర్లు తిరుగుబాటు బావుటా ఎగురవేసేందుకు జరిగిన ప్రయ త్నం గానే సోమవారం నాటి ఘటనకు కారణంగా పలువురు అభివర్ణిస్తున్నా రు. డీజల్ బిల్లుల మోసాలతో పాటు మరికొన్ని రకాలుగా నిధులను పక్కదారి పట్టించడం జరుగుతోం దని పలువురు కౌన్సిలర్లు ఇది వరకే బహిరంగంగా ఆరోపించిన సంగతి తెలిసిందే. పురపాలికలో పారిశుధ్యం విభాగం కింద 3 వ్యర్థాలను తరలించే ఆటోలు, రెండు ట్రాక్టర్లు, ఓ కంప్యాక్టర్ వాహనాలు ఉన్నాయి. ఇటీవల ఓ డోజర్‌ను కూడా ఏర్పాటు చేసుకున్నారు. ఈ వాహనం వారంలో రెండు రోజులు మాత్రమే కొన్ని గంటల పాటు తాత్కాలిక డంపింగ్ యార్డు వద్ద పనిచేస్తుంది. వాహనాలకు 15 నుండి 20 రోజులకు గాను రమారమి రూ.60వేల వరకు డీజల్ ఖర్చు వస్తుందని సమాచారం. అయితే పురపాలిక పద్దులలో ఖర్చు సుమారు రూ. 1.60 లక్షల పైబడే ఉంటుంది. అంటే సగటున రూ.లక్ష వరకు చేతివాటం కింద కొంత మంది జేబుల్లోకి వెళ్లడం బహిరంగ రహస్యమే. ఈ తంతు తొలి నుండి కొనసాగుతున్నట్లు సమా చారం. చేతివాటం కింద దక్కిన సొమ్మును ఉద్యోగుల హోదాలను బట్టి వాటాల కింద విభజించి పంచుకుం టున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రజాధనాన్ని అప్పనంగా దోచుకుంటున్న తీరుపై కొంత మంది కౌన్సిలర్లు రుసరుసలాడుతున్నప్పటికీ ఫలితం లేదు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నిధుల లేమిని సాకుగా చూపే పాలకులు ఇలాంటి దోపిడీ వ్యవహారాలపై దృష్టి సారించి వాటిని అరికట్ట గలిగితే పట్టణంలో మరింత అభివృద్ధి సాధ్యమవు తుందని అభ్యుదయవాదులు గుర్తుచేస్తున్నారు.

ప్రజాకంటక ప్రభుత్వాలను

గద్దెదింపుదాం

రైతాంగ సమస్యల పరిష్కారంలో వైసీపీ విఫలం

జగనన్న కాలనీల్లో అంతులేని అవినీతి

సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మండిపాటు

-5లో

యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

చర్యలు తీసుకుంటాం : తాహసీల్దార్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండలంలోని హనుమనగుత్తి గ్రామ పంచాయ తీ పరిధిలో గల వెంకన్న గారిపల్లె సమీపం లోని పెన్నానది నుండి యదేచ్ఛగా ఇసుకను అక్రమ రవాణా చేస్తు న్నట్లు ఆ గ్రామానికి చెందిన పలువురు చెబుతున్నారు. ముఖ్యం గా రాత్రి సమయాల్లో ట్రాక్టర్లు విచ్చలవిడిగా ఇసుకను రవాణా చేస్తు న్నట్లు సమాచారం. ట్రాక్టర్లు ఎర్రగుంట్లకు మూడు మార్గాల ద్వారా ఇసుకను తరలిస్తు న్నట్లు తెలిసింది. రవాణా సమ యంలో ట్రాక్టర్ల నుండి హనుమనగుత్తి రస్తాలో వెదజల్లబడిన ఇసుక ను మనం ప్రత్యక్షంగా చూడవచ్చు. ఈ వ్యవహారంపై మండల తాహ సీల్దార్ సౌభాగ్యలక్ష్మీని వివరణ కోరగా తాను అక్రమ రవాణా అంశా న్ని గనులు భూగర్భ, పోలీసు శాఖలకు సమాచారం ఇవ్వడంతో పాటు సంబందిత వీఆర్ఏలను అప్రమత్తం చేస్తామని తద్వారా ఇసుక రవాణాకు అడ్డుకట్ట పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టత నిచ్చారు.

బిజెపి ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర- సుండుపల్లె : భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 1090 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది రాజంపేట నియోజకవర్గంలో నెల రోజులుగా నిర్వహించేటటువంటి అన్నదాన కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు సుండుపల్లిలో అన్నదాన కార్యక్రమం రాష్ట్ర బిజెపి కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు ఆర్థిక సహాయంతో నిర్వహించడం జరుగుతున్నదిని బీజేపీ కిసాన్ మోర్చా జోనల్ ఇన్చార్జి వెంకట్రామరాజు పేర్కొన్నారు నిరుపేదలు, చిరు వ్యాపారస్తులు, ఇతర ప్రాంతాల ప్రయాణికులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బీజేపీ కిసాన్ మోర్చా జోనల్ ఇన్చార్జి వెంకట్రామరాజు మండల బిజెపి అధ్యక్షులు సిద్ధవటం నాగరాజా ఓ బి సి మండల అధ్యక్షులు గొడ్డిళ్ల శ్రీనివాసులు బిజెపి మండల సీనియర్ నాయకులు గోపాల్ రాజు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సుప్రీమ్‌కోర్టు తీర్పు హర్షణీయం

విశాలాంధ్ర-వేంపల్లె: చత్తీస్‌గడ్ మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి వ్యవహరించిన తీరు అప్రజాస్వామికమని సుప్రీమ్‌కోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని ఆమ్‌ఆద్మీపార్టీ జిల్లా కో ఆర్డినేటరు రహంతుల్లా, జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ రజాక్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మంగళవారం వేంపల్లెలో విలేకరులతో మాట్లాడుతూ చత్తీస్‌గడ్‌లో మొత్తం 36 మున్సిపాలిటీల కు ఎన్నికలు జరిగాయన్నారు. ఇందులో 14 బిజెపి, ఇద్దరు ఆమ్‌ఆద్మీపార్టీ నాయకులు, 13 కాంగ్రెస్ విజయం సాధించిందన్నా రు. ఎన్నికల నిర్వహణలో ఎన్నికల అధికారిపై కోర్టు చర్యలు చేపట్టడం శుభపరిణామన్నారు. కార్యక్రమంలో ఆప్ మండల సభ్యులు షఫీ, పీరుబాషా పాల్గొన్నారు.

15లోపు రైతులు పంట నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-అట్లూరు : బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధి లోని అట్లూరు మండలంలో కమలకూరు, మన్నెం వారిపల్లి, మాడపురు, కామ సముద్రం, కుంభగిరి, తంబళ్ళ గోంది, కొండూరు గ్రామాల్లో ఈ పంట నమోదు చెకింగ్ చేయడం జరిగింది. సర్వే నంబర్, ఖాతా నెంబరు,పంట రకం, నాటిన తేదీ, నీటి వనరు, విస్తీర్ణం, సాగు పద్ధతులు వంటి అంశాలపై ఆరా తీసి రికార్డ్సను, క్షేత్ర స్థాయిలో రైతులతో మాట్లాడి సరిపోల్చడం జరిగింది. కామసముద్రం లో 140ఎకరాలకు పైగా జొన్న సాగు జరిగింది. జొన్నలు పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు రూ.3180/-కొనుగోలు చేయుట జరుగుతుంది. ఈ మేరకు రైతులతో చర్చించడం జరిగింది. ఈ పంట నమోదు అన్ని ప్రభుత్వ పథకాలు, ప్రయోజనాలు కు ఉపయోగ పడుతుంది. ఫిబ్రవరి 15 తేదిలోపు రైతులు ఈ పంట నమోదు, ఈకెవైసి ప్రక్రియ పూర్తి చేయించుకోవాలి. పూర్తి వివరాలు కొరకు రైతు భరోసా కేంద్ర సహాయకులను సంప్రదించాలి. ఈయన వెంట రైతు భరోసా కేంద్ర సహాయకులు అనూష,సందీప్, దేవగుడి సందీప్, రామ మోహన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

కరాటే ఛాంపియన్ షిప్‌లో పవన్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఈ నెల 4వ తారీకున బెంగలూరు షోటోకాన్ కరాటే డు అకాడమి ఆఫ్ ఇండియా వారు బెంగలూరు కెంపె గౌడ కప్ - 2024, జాతీయ స్థాయి ఒపెన్ కరాటే పోటీలు నిర్వహించారని ఈ కరాటి పోటీలలో మా విద్యార్థులు విజయం సాధించారని పవన్ కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ లెక్కల జోగిరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కరాటే ఛాంపియన్ షిప్ లో పవన్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు రెండు మొదటి స్థానములు, ఒకటి రెండవ స్థానము ఒకటి మూడోస్థానం, మొత్తం నాలుగు ట్రోఫీలు కుమితే (ఫైట్)లో గెలుచుకున్నారని తెలిపారు. యం. మేఘన -35 కేజీ ఫైట్ విభాగంలో ఫస్ట్ ప్లేస్ ట్రోఫీ గెలిచింది, వి. విగ్నేష్ ప్లస్35 కేజీ ఫైట్ విభాగంలో ఫస్ట్ ప్లేస్ ట్రోఫీ గెలుచుకున్నాడు యం. అను ఏంజెల్ ప్లస్45 కెజీ ఫైట్ విభాగంలో రెండవ స్థానం ట్రోఫీ గెలుచుకున్నది యం.కె. చైతన్య కుమార్ ప్లస్50 కేజి ఫైట్ విభాగంలో మూడవ స్థానం ట్రోఫీ గెలుచుకున్నాడు పిల్లలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన కోచ్ విజయ్ ను అభినందించారు కరాటేలో జాతీయ స్థాయిలో 12 వందలమంది పాల్గొన్న ఈ కాంపెటీ షన్ లో 2 ఫస్ట్ ప్రైజ్ లు, 1 సెకండ్ ప్రైజ్, 1 థర్డ్ ప్రైజ్ రావడం చాలా సంతోషాన్ని కల్గిస్తున్నది అని ఆయన అన్నారు. ఇక ముందు కూడా జాతీయ స్థాయిలో ఇంకా పాల్గొని అటు స్కూల్ కు ఇటు తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని అన్నారు.

నవరత్నాలుకాదు.. అవి నవమోసాలు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: జగన్ ప్రభుత్వం అమ లు చేసిన నవరత్నాలు కావవని అవి నవమోసాలు అని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి ఎద్దేశా చేశారు. ఆయన మాట్లాడు తూ రాష్ట్రంలో సమగ్రాభి వృద్ధిని సాధించామని, అలాగే విద్యవైద్య రంగాలల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చామని, ప్రతి హామీని నెరవేర్చామని, మహిళా సంక్షేమానికి పెద్దపీఠ వేశామని గవర్నరు ప్రసంగంలో వైసీపీ నాయకులు చెప్పిండం గర్హణీయమన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో నవరత్నాలు నకిలీ గులకరాళ్లుగా మారాయన్నారు. జగన్ పాలనలనే విద్యావ్యవస్థ అస్తవ్యస్థమైం దన్నారు. పాఠశాలల్లో మాతృభాషను రద్దేచేసి ఆంగ్లభాషను ప్రవేశపెట్టి తెలుగుభాషను విధ్వంసం చేశారని ఆయ న ధ్వజమెత్తారు. 3,4,5 తరగతులను విడగొట్టి హైస్కూల్‌లో విలీనం చేయడం పిచ్చితుగ్లక్ చర్య అన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసీపీ రెండు ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని విమర్శించారు. విభజన అంశాలు నేటికి కూడా నెరవేరకపోవడంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సుమారు 30ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. రాబోవు ఎన్నికల్లో బిజెపిని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడిస్తారని తెలిపారు. విభజన అంశాలు నెరవేర్చేది కాంగ్రెస్ పార్టీనేనని ప్రజలకు అర్థమైందన్నారు. రాబోవు ఎన్నికల్లో దేశంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్‌పార్టీ అధికారం చేపడుతుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఫాతిమా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, కడప నందు గుడ్ సమ్మరీటన్ లాస్ మీద అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహిం చాము. ఉప రవాణా కమిషనర్ మీరా ప్రసాద్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాద బాధితులను దగ్గరలో ఉన్న హాస్పటల్ కు స్వచ్ఛందంగా చేర్చే గుడ్ సమ్మరీ టెన్స్ కు రక్షణ కల్పించడానికి మోటార్ వాహనాలు చట్టం 1988లో సెక్షన్ 134ఎ మరియు సెంట్రల్ మోటార్ వెహికల్స్ రూల్స్ 1989 లో రూల్ 168 మరియు రూల్ 169 చేర్చినారని, ఈ సెక్షన్ రూల్స్ ద్వారా గుడ్ సమరిటిన్ పూర్తి రక్షణ ఉంటుందని, ప్రమాద బాధితులను దగ్గరలో ఉన్న హాస్పిటల్ కి చేర్చి వారు వెళ్లిపోవచ్చునని వారు ఏ విధమైన మెడికల్ బిల్లులు గాని ఫీజులు గాని చెల్లించవలసిన అవసరం లేదని హాస్పటల్ వద్ద నిరీక్షించవలసిన అవసరం కూడా లేదని ఏ విధమైన పోలీస్ కేసులో ఉండవని తెలియపరిచారు. వారి వివరాలు కూడా వారి అనుమతితో తప్ప నమోదు చేయబడవని అన్నారు. అంతేకాకుండా వారిని ప్రోత్సహించడానికి ఒక్కొక్క యాక్సిడెంట్‌కు గుడ్ సమరిటన్ కు రూ.5000 నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రం అందిస్తారని, ఒకవేళ ఒక యాక్సిడెంట్ లో సాయం చేసిన తర్వాత గుడ్ సమరిటన్స్ ఒక్కరి కంటే ఎక్కువ మంది ఉంటే అందరికీ.. 5000 రూపాయలు సమానంగా పంచబడుతుందని, ప్రశంసా పత్రం విడివిడిగా ఒక్కొక్కరికి ఇవ్వబడుతుందని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ మనోహర రెడ్డి మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు రహదారి భద్రత నియమాలు పాటించాలని అన్నారు. ట్రాఫిక్ సిఐ సీతారామ రెడ్డి మాట్లాడుతూ టూ వీలర్ పై వెళ్లేవాళ్లు హెల్మెట్ ధరించాలని కారులో ప్రయాణించేవారు సీటు బెల్ట్ ధరించాలని అధిక వేగంతో వాహనాలు నడపరాదని మద్యం మత్తులో వాహనాలు నడపరాదని భద్రత నియమాలన్నీ పాటించాలని అన్నారు. ఏపీఎస్ఆర్టీసీ జోన్ 4 గిడుగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలం దరూ అవయవదానాలు చేసి మరణంలో కూడా జీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడిలు, డాక్టర్లు, స్టూడెంట్‌లు తదితర సిబ్బంది మోటార్ వాహనాల తనిఖీ అధికారులు విజయభాస్కర్, ప్రసాద్ మరియు రోడ్ సేఫ్టీ ఎన్జీవో రమణ మొదలైన వారు పాల్గొన్నారు.

మారుమూల గ్రామాలలో జనసేన ప్రచారం

విశాలాంధ్ర -సుండుపల్లె : జనంలో జనసేన కార్యక్రమం మంగళవారం సుండుపల్లె మండలంలో జనంలో జనసేన కార్యక్రమం పాళెంగడ్డ బిడికి, తొగురుపల్లె, మాచిరెడ్డిగారిపల్లె, క్రిష్ణాపురం, బిడికి, చిన్నబిడికి, రెడ్డివారిపల్లె బండ్లపల్లె లలో జనసేన నాయకులు జనసైనికులు ఇంటింటికి ప్రచారం చేసి శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్దాంతాలను ఎన్నికల గుర్తు "గాజు గ్లాస్"ను వివరించి కరపత్రాలను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మనోహర్ , రామయ్య, అబ్దుల్లా , నాగేంద్ర , మహేష్ ,చంద్రశేఖర్,సాయి , స్వామి, మదను,అలీ,సురేష్ , ప్రతాప్ , నజీర్ ,షణ్ముఖ , నాగార్జున, నారాయణ , గణేష్ , వెంకటేష్ , వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణే మన కర్తవ్యం

విశాలాంధ్ర-పులివెందుల: రోడ్డు ప్రమాదాల నివారణే మన ప్రధాన కర్తవ్యమని ఎంవిఐ ప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ సురేష్‌రెడ్డిలు పేర్కొన్నారు. జాతీయ భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం స్థానిక చైతన్య డిగ్రీ కళాశాలలో డ్రైవింగ్‌పై అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా విద్యార్థులను ఉద్దేశించి సురేష్‌రెడ్డి మాట్లాడుతూ ఒకవేళ ఏదైనా ప్రనమాదం జరిగి మనుషులు గాయపడితే అటు వంటి సమయంలో క్షతగాత్రులకు మెరుగైన వైద్యచిత్సలు అందించేందుకు విద్యార్థులు తగు ప్రమాద సమాచారాన్ని అందుబాటులో ఉన్న పోలీస్‌స్టేసన్‌కు తెలియజేయాలన్నారు. దీని వల్ల క్షతగాత్రులు ప్రాణాపాయాల నుంచి రక్షణ పొందే అవకాశం ఉందన్నారు. ఇలా రోడ్డు ప్రమాదాల బాధితులకు సహాయ సహకారం అందించే వారికి ప్రభుత్వం నగదు బహుమతి కూడా అందజేస్తుందన్నారు. రోడ్డు ప్రమాదాలపై మరింత లోతుగా అవగాహన కల్పించేందుకు ఆయనతో పాటు ఎంవిఐ బివి ప్రసాద్‌లు గోడపత్రాలను అతికిస్తూ అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల వల్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, సలహాలు విద్యార్థులకు విశదీకరించారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు : కడప

O.S. No. 694 / 2023

M. శశి రేఖ ...పిటిషనర్/ వాది

V/s

J.రాజ్ కుమార్, S/o లేట్ J.ఐజక్, క్రిస్టియన్, డోర్ నెంబర్ 101/257-6, శ్రీ సాయి నగర్, కడప నగరం, వైఎస్ఆర్ జిల్లా.
...రెస్పాండెంట్ /ప్రతివాది

విషయము: మహారాజశ్రీ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు పై కేసులోని ప్రతివాది అయిన J.రాజ్ కుమార్ గారికి కోర్టు వారు సమన్లు జారీ చేయుట గురించి.

ఇందుమూలంగా పై కేసులోని ప్రతివాది అయిన J.రాజ్ కుమార్ గారికి తెలియచేయడం ఏమనగా!

పై పేర్కొన్న వాది మీపై O.S.No.694/2023 దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావా నోటీసు పత్రికాముఖంగా మీకు జారీ చేయుటకు గాను రాజశ్రీ కోర్టు వారి ఆదేశం వాది పొందియున్నారు. సదరు దావా 27-02-2024 వ తేదీన వాయిదా ఉన్నది.

కావున 27-02-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై పేర్కొన్న కోర్టు వారి ముందు మీరు స్వయముగా కానీ, మీ వకీలు ద్వారా కానీ హాజరు అవుట కొరకు రాజశ్రీ కోర్టు వారి ఆదేశములతో ఈ నోటీసు జారీ చేయడమైనది. మీకు సదరు వ్యవహారంలో ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల, 27-02-2024 వ తేదీన కోర్టు వారికి తెలుపుకొనవలెను, లేనియెడల రాజశ్రీ కోర్టు వారు సదరు కేసులో మీపై పరోక్షంగా తీర్మానించబడును.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

Sd/-
THOTA BALA SUBRAMANYAM,
B.S. ARSHIYA ANJUM,
Advocates for Plaintiff
ARSHINE LEGAL AID BUREAU,
Room No.2, Arogyamatha Church Complex,Opp. Collector's Bungalow, R.S. Road,Kadapa City, Y.S.R. District -516004.
Cell: 7989814243

వైసీపీ, టీడీపీలకు ఓటు అడిగే హక్కు లేదు

కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు వై.విష్ణుప్రీతమ్‌రెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు. వై. విష్ణు ప్రీతమ్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ కడప నియోజవర్గంలో ఇప్పటి వరకు 15 ఎలక్షన్లు జరిగినవి ఇప్పటి వరకు ఎప్పుడు లేని భయానక వాతావరణం ఈ ఎలక్షన్ వల్ల వచ్చిందన్నారు. కడప నియోజవర్గం ఓటర్లు హుందాగా వ్యవహరించి ఓటు రూపంలో మీకు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది కాంగ్రెస్ పార్టీగా మేము ఓటర్లకు విజ్ఞప్తి చేసేది ఏమనగా ఎవరైతే కడప నియోజవర్గాన్ని ప్రశాంతంగా ఉంచుతారో అలాగే కడప ప్రజలకు మేలు చేస్తారో గమనించి ఓటు వేయాలన్నారు. పజాక్షేత్రంలో ఇరు పార్టీలకు ధీటుగా కడప కు చేసిన మేలు చేయబోయే మేలు తెలిపి ప్రజలను ఓటు అడిగే దైర్యం మాకు ఉందని మరి మీకు అదే దైర్యం ఉందా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నగర ఉప అధ్యక్షులు మధురెడ్డి, పాలెంహరి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు బాబు, నగర నాయకులు మౌలానా, తలహా, నగర కార్యదర్శిలు సులోచన, వెంకట సుబ్బమ్మ, నగర మహిళా అధ్యక్షురాలు లావణ్య తదితరులు పాల్గొన్నారు.

మసీదులో కలెక్టర్ ప్రార్థనలు

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: మంగళవారం ఉదయం రాయచోటి ఠాణా సర్కిల్ లోని పెద్ద జామియా మసీదును జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ జాయింట్ కలెక్టర్ ఫార్మన్ అహ్మద్ ఖాన్, మునిసిపల్ చైర్మన్ ఫయాజ్ భాషలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మసీదు మత పెద్దలు కలెక్టర్, జేసీలకు ఘనంగా స్వాగతం పలికారు. జామియా మసీదు యొక్క విశేషాలను కలెక్టర్, జేసీలకు వివరించారు. అనంతరం మత పెద్దలతో కలిసి కలెక్టర్, జేసీ, మునిసిపల్ చైర్మన్ ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీపై విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ప్రధాన ప్రతిపక్షం నాయకులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ పై మంగళవారం ఉదయం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బత్యాల చంగల్ రాయులు రైల్వేకోడూరు నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథ నాయుడు అధ్వర్యంలో రంగనాయకులపేట 92,93 వార్డులలో ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను పంచిపెట్టి విస్తృతంగా ప్రచారం చేపట్టారు.టిడిపి ప్రముఖ నాయకులు మాజీ ఉప సర్పంచ్ నర్జాల హేమరాజ్, మాజీ ఎంపిటిసి ఇంచార్జీ బత్తిన ఆనంద్ యాదవ్, వార్డు మెంబర్ పోతురాజు నవీన్ మాట్లాడుతూ వైసిపి ఆరాచక పాలన తో అభివృద్ధిలో 30 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయిన ఆంధ్రప్రదేశ్ ను ప్రగతి బాటలోకి తీసుకురాలంటే అది ఒక్క చంద్రబాబునాయుడు కే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ ఎస్ఎఫ్ నాయకులు కొమరాల రాజశేఖర్,వలిమి కుమార్, హేమంత్,కటారు అలివేలమ్మ, మాజీ ఎంపిటిసి మంజుల,డబ్బు హెమ్, గోవింద్ లక్ష్మి, తదితరులు పాల్గొని విస్తృతంగా ప్రచారం చేపట్టారు.

పోలింగ్ కేంద్రాలలో మౌళిక వసతుల కొరకు కృషి: ఇఆర్ఓ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌళిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తామని నూతన ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారిణి బి.లీలారాణి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న క్లైయిమ్స్, అభ్యంతరాలను ఫారం 6, 7, 8 దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఓటర్ల జాబితాలో తప్పులు దొర్లితే ఆయా బిఎల్ఓ లదే ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.వచ్చిన క్లైయిమ్స్ అన్నింటినీ పెండింగ్ లో పెట్టకోకుండా ఎప్పటికప్పుడు ప్రొసీజర్ ప్రకారం క్లియర్ చేసుకోవాలన్నారు.రాజకీయ పార్టీల అపోహలకు,అనుమానాలకు అవకాశం ఇవ్వద్దన్నారు.ఓటర్ జాబితాకు సంబంధించిన సమస్యలన్నింటినీ ప్రణాళిక బద్ధంగా పూర్తి చేసి అప్డేట్ చేయాలన్నారు.జాగ్రత్తగా ఎన్నికల విధులను నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ డి.అమరేశ్వరి, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దారు ఎ.శిద్దేశ్వరరావు, ఆర్ఐ రాజశేఖర్, రీసర్వే డిప్యూటీ తహశీల్దారు మానస, మండల సర్వేయర్ కర్నాటి సుదర్శన్, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున రెడ్డి, రుత్విక్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ సాయివెంకటరాఘవేంద్ర, కంప్యూటర్ ఆపరేటర్లు పెనుగొండ సుబ్బరాయుడు, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పది ఏళ్లు ఎమ్మెల్యేగా నగరానికి ఏమి చేశారు

టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజల ఓట్లతో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి నగరాభివృద్ధికి ఏమి చేశారని, టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే అంజద్ భాషను సూటిగా ప్రశ్నించారు. ద్వారకా నగర్ లోని ఆయన నివాసంలో మంగళవారము ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది ఓటమి భయంతో, టిడిపి పోస్టర్లను చించి వేయించే స్థాయికి దిగజారి పోయారని విమర్శించారు. 31 వ డివిజన్ లో టిడిపి స్టిక్కర్లు తొలగించారని, డివిజన్ ఇంచార్జ్ ఇంటికి ఉన్న స్టిక్కర్లు తొలగించే ప్రయత్నం చేయగా, ఆయన తిరగబడితే, కుదరక వెళ్లారని చెప్పారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా నగరానికి ఏమి చేశారని అడిగితే, మాపై సి ఫోర్ భాష విమర్శలు చేయిస్తున్నారని అన్నారు. సచివాలయ ఉద్యోగులు, వాలంటరీలు కొందరు వైసీపీ ఏజెంట్లలా వ్యవహరిస్తున్నారని వారి తీరుపై ఆయన మండిపడ్డారు. ఎమ్మెల్యే ఉన్నారని అనుకుంటే, రాబోవు టిడిపి ప్రభుత్వంలోప్రతిఫలం అనుభవించక తప్పదు అన్నారు., అనంతరం రెడ్డప్ప గారి మాధవి మాట్లాడుతూ ఓటర్ ఫైనల్ లిస్టులో డెత్, డబుల్ ఎంట్రీలు 20వేల పైబడి ఉన్నాయని, అధికారులు వాటిని తొలగించాలన్నారు. 70వ బూత్ లో 700 మందిని దొంగ ఓటర్లను చేర్చారని, ఓటర్ల లిస్టును చూపారు. దొంగ ఓట్లతో అధికారంలోనికి రాగలమనే,వైసీపీ నేతలు గెలుస్తామని ధీమాగా గెలుపును లెక్కలేసి చెబుతున్నారని ఆమె అన్నారు. అధికారులు విచారణ జరిపి డెత్, డబుల్ ఎంట్రీలను తొలగించాలని, లేనిపక్షంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కమిషనర్ కు వివరిస్తామని ఆమె హెచ్చరించారు.

వైసీపీ ప్రభుత్వం హయాంలో పోలీసులకు రక్షణ కరువు

ఎర్ర చందనం దొంగల దాడిలో పోలీసులు చనిపోవడం బాధాకరం

వైసీపీ స్మగ్లింగ్ కు అడ్డురాకుండా ప్రభుత్వ టాస్క్ ఫోర్స్ ను నిర్వీర్యం చేసింది

టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల

విశాలాంధ్ర - రాజంపేట:స్మగ్లర్లకు టిక్కెట్లు ఇచ్చే జగన్ ప్రభుత్వంలో పోలీసులకూ భద్రత లేదని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఎర్రచందనం దొంగల చేతిలో పోలీసు కానిస్టేబుల్ చనిపోవడం బాధాకరం, అన్నమయ్య జిల్లా కె.వి.పల్లి మండలంలో కూంబింగ్ నిర్వహిస్తున్న టాస్క్ ఫోర్స్ పోలీసులపై ఎర్రచందనం స్మగ్లరు దాడులకు పాల్పడ్డారన్నారు.ఎర్రచందనం తరలిస్తున్న వాహనాన్ని ఆపే ప్రయత్నం చేసిన పోలీసులను స్మగ్లర్లు తమ వాహనంతో ఢీ కొట్టారు. ఈ క్రమంలో వారిని అడ్డుకోబోయిన 14వ బెటాలియన్ కానిస్టేబుల్ గణేష్ మృతి చెందడం బాధాకరమన్నారు.ఎర్రచందనం స్మగ్లర్లకు అసెంబ్లీ టిక్కెట్లు ఇచ్చే సంస్కృతి ఉన్న వైసీపీ పార్టీ అధికారంలో ఉంటే...వ్యవస్థలు ఎలా మనగలుగుతాయని ప్రశ్నించారు.స్మగ్లర్లు, గూండాలకు సీఎం ప్రాధాన్యమిస్తుంటే వాళ్లు పోలీసులను ఏం లెక్క చేస్తారని ప్రశ్నించారు.తెలుగుదేశం ప్రభుత్వంలో ఎర్రచందనం దొంగలపై నాడు కఠినంగా వ్యవహరించామన్నారు. ఎర్రచందనం వైపు స్మగ్లర్లు చూడాలంటేనే భయపడే పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు.నాడు స్మగ్లింగ్ ను అరికట్టడం కోసం పటిష్టంగా పనిచేసిన టాస్క్ ఫోర్స్ ను ఈ ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగా నిర్వీర్యం చేసిందని ఆరోపించారు.వ్యవస్థలు గాడి తప్పినప్పుడు అందులో అందరూ బాధితులే అవుతారని...ఇప్పుడు గణేష్ మృతికి ఈ అధికారులు, ప్రభుత్వం ఏం సమాధానం చెపుతుందని ప్రశ్నించారు.పోలీసులపై ఎర్రచందనం దొంగలు దాడులు చేయడం, ప్రాణాలు తీయడం రాష్ట్రంలో దారుణ పరిస్థితులకు అద్దం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన గణేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఎర్ర చందనం స్మగ్లర్లపై ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుధాకర్, టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు, పట్టణ అధ్యక్షులు డిఆర్ఎల్ మనీ, అనసూయమ్మ, ముస్లిం మైనార్టీ నాయకులు హుమయూన్, టిడిపి నాయకులు కొండయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఆర్య వైశ్య ఉద్యోగుల సంక్షేమ

చైర్మన్‌గా సాదు వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ఆదివారం పులివెందు లలో వాసవి కళ్యాణ మండపం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్య వైశ్య ప్రముఖులు గుబ్బ చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో కడప జిల్లా ఆర్య వైశ్య ఉద్యోగుల సంక్షేమ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సాదు వెంకటేశ్వర్లు, పోరుమామిళ్ల పట్నం వాసులు జిల్లా ఆర్య వైశ్య ఉప అధ్యక్షులుగా గాజులపల్లి శ్రీనివాసులు, పెసల నరసింహులు, మాలేపాటి సత్య నారాయణ, మంజునాథ సుధాకర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమనకు కడప పార్లమెంట్ సభ్యులు వైస్ అవినాష్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్కల ద్వారకా నాథ్, రాష్ట్ర ఆర్య వైశ్య ప్రముఖులు జిల్లా ఆర్య వైశ్య అధ్యక్షులు, హాజరు అయినారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల ఆర్య వైశ్యులు, మండల ఆర్య వైశ్య అధ్యక్షులు కొప్పరపు ప్రసాద్ హర్షం ప్రకటించారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు ఇలియాస్ భాష

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు సందర్భంగా రాయల్ రషీద్ అసోసియేషన్ వారు ముద్రించిన ట్రాఫిక్ నిబంధన కరపత్రాలను పోస్టర్లను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాగితాల పెంట నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ జిలాని భాష, ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు ఎస్.ఎం.డి ఇలియాస్ భాష, ఎస్ టి యు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కె.బాలగంగి రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ చెన్నకేశవరెడ్డి రుటా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అలీ అక్బర్. జాకీర్ హుస్సేన్. విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ద్విచక్ర మోటార్ ఒక్కరికి అవసరమ కావున అతివేగంగా వాహనం నడపకుండా వాహనంపై ఎక్కువ మంది తో ప్రయాణం చేయడం కూడా నేరమని ట్రాఫిక్ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని వారు అన్నారు. అనంతరం ఆర్ఆర్ సంస్థ అధ్యక్షుడు అబ్దుల్ రాయల్ కరీముల్లా కాగితాల పెంట నుంచి నాగరాజా పేట వరకు ట్రాఫిక్ నిబంధనల కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

52 మద్యం బాటిళ్లు స్వాధీనం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : అక్రమం గా అమ్ముతున్న 52 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ వి.మల్లికార్జునరెడ్డి తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఎస్ఐ మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ రాబడిన సమాచారం మేరకు పోరుమామిళ్ల మండలం కవలకుంట్ల గ్రామానికి దగ్గరలో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా మద్యం అమ్ముతున్న కవలకుంట్లకు చెందిన వీరపోగు అబ్రహాం, కవలకుంట్ల పాపయ్య అనే ఇద్దరు వ్యక్తుల నుండి 52 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు సబ్సిడీ పథకాలు అందించాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: గ్రామీణ పేద రైతులను, యువకులను దృష్టిలో పెట్టుకొని పశుసంవర్ధక శాఖ పాడి పరిశ్రమ, పాల ఉత్పత్తులను పెంపొందించే విధంగా కోళ్లు, మేకలు, గొర్రెలు, ఎద్దులు, బర్రెలతో పాటు తదితర వాటిపై జీవనం కొనసాగించే సాధారణ ప్రజానీకానికి ఆర్థికపరంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సబ్సిడీ పథకాలు అందించాలని ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి వేదిక కన్వీనర్ నాగరాజు పశుసంవర్ధక సహాయ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నియోజకవర్గ పరిసర ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లేకపోవడం వల్ల సెల్ఫ్ ఎంప్లాయిమెంట్‌లో భాగంగా కోళ్లు, మేకలు, గొర్రెలె, ఎద్దులు, బర్రెలతో జీవనం కొనసాగించుకుంటూ ఉన్నారని, అయితే పశుసంవర్ధక శాఖలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాధారణ ప్రజానీకానికి ఏ మాత్రం అందించలేదని, గత ప్రభుత్వంతో పోలిస్తే ఈ ప్రభుత్వం కూడ పశుసంవర్ధక శాఖలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయరంగం నరసింహా రెడ్డి, కార్మికసంఘం నాగేంద్ర, పారిశ్రామిక రంగం రవితేజ, చేనేత రంగం కంకర శ్రీను, మైనార్టీ విభాగం రియాజ్, చేతివృత్తిదారుల విభాగం సురేంద్ర పాల్గొన్నారు.

విద్యుత్ వృధాను అరికట్టండి: ఎస్ఈ

విశాలాంధ్ర-యర్రగుంట్ల: స్థానిక విద్యుత్ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం జిల్లా విద్యుత్ శాఖ అధికారి (ఎస్ఈ) ఎస్.రమణ ఎర్రగుంట్ల, వీరపునాయునిపల్లె, కమలాపురం మండలాల కు చెందిన అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక మార్లు పగటిపూట విద్యుత్ లైట్లు వెలుగుతుండడంపై హెచ్చరికలు జారీ చేసినప్పటికీ తగు చర్యలు లేవని ఇకపై ఇలాంటి సమాచారం తన దృష్టికి వస్తే సంబంధిత సిబ్బందిపై తగు చర్యలు తీసుకుంటానని ఘాటుగా హెచ్చరించారు. ఒక్క యూనిట్ విద్యుత్ కూడా వృధాకాకూడదని ఆయన సూచించారు. రాబోవు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందజేయాల న్నారు. అవసరమైన ప్రాంతాలలో నూతనంగా ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వినియోగదారుల సమస్యల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ఉపేక్షించబోనని హెచ్చ రించారు. కిందకు వేలాడుతున్న తీగలను సరిచేయడం, లైన్ల మధ్య ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం వంటి పనులలో నిర్లక్ష్యం తగదన్నారు. రైతులకు వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరాలో అవాంతరాలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతకుముందు ఆయన అయ్యవారుపల్లె, పాలగిరి సబ్‌స్టేషన్ల పరిధిలో క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు.

డాక్టర్ షేక్ మల్లిక కకు అభినందనలు

విశాలాంధ్ర-కడప: డాక్టర్ షేక్ మల్లిక పోస్ట్ గ్రాడ్యుయేట్ 2017- 2020 వరకు కడప ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజీ విభాగంలో చదువు పూర్తి చేశారు. 2020వ సంవత్సరంలో జరిగిన పీజీ పరీక్షల్లో అత్యున్నత స్థానం అందుకున్నారు. ఈరోజు విజయవాడలో జరిగిన వైఎస్సా ర్ యూనివర్సిటీ 26 వ స్నాతకోత్సవం సందర్భంగా డాక్టర్ షేక్ మల్లిక స్వర్ణ పథకం అందుకున్నారు. ఈ సందర్భంగా కడప ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. సురేఖ, జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, సి ఎస్ ఆర్ ఎం ఓ డాక్టర్ శ్రీనివాసులు, గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ లక్ష్మీ సుశీల మరియు డాక్టర్ కేశవ చంద్ర, డాక్టర్ రేఖారావు మరియు విభాగంలోని వైద్యులు అందరూ అభినందనలు తెలిపారు.

దహన క్రియలకు ఆర్థిక సహాయం అందించిన వైస్ ఎంపిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం ఓబనపల్లి అరుంధతివాడకు చెందిన వైసీపీ నాయకులు నగిరిపాటి నాగరాజు పెద్దమ్మ కుమారుడు నగిరిపాటి కృష్ణయ్య ఆకస్మికంగా మృతి చెందాడు. మృతి సంఘటన విషయం తెలుసుకున్న ఆపద్భాంధవుడు పేదల పాలిట పెన్నిధి ఆశాజ్యోతి వైస్ ఎంపిపి రామి రెడ్డి ధ్వజారెడ్డి హుటాహుటిన ఓబనపల్లి అరుంధతి వాడకు వెళ్లి మృత దేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు. మృ తుడి కుటుంబం ఆర్థిక పరిస్థితి దృష్ట్యా దహన క్రియల కు ధ్వజారెడ్డి 20 వేల రూపాయలు అందజేసి మానవ త్వా న్ని చాటు కున్నారు. ఈయన వెంట మల్లు కృష్ణా రెడ్డి, కంచర్ల రమణా రెడ్డి, డివి రమణ,శివాజీ పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి జగనన్న మళ్లీసిఎం కావాలి

విశాలాంధ్ర -కమలాపురం : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ సిఎం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పందిళ్ల పల్లె గ్రామంలో కమలాపురం ఎమ్మెల్యే పి రవి రెడ్డి ఆదేశాల పరిధిలోని ఆ గ్రామంలో ఎన్నికల యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఇందులో భాగంగా అవార్డు పరిధిలోని ప్రతి ఇంటికి పర్యటించి ప్రజల సమస్యలను పరిష్క రించే విధంగా వారికి అందిన నవరత్నాల పథకాల గురించి ప్రజలకు వివరంగా చెబుతూ జగన్‌న్ను రెండవసారి ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యే రవి రెడ్డి ని మారో సారి ఎమ్మెల్యే గా అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా ప్రజలకు చెబుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ మండలి నాయకురాలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్‌కు రాహుల్‌గాంధీ ప్రధాని కావాలి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : భారతదేశం బాగుండాలన్నా భారత దేశం సుఖశాంతులతో ఉండాలన్నా భారతదేశం లౌకిక దేశంగా ఉండాలంటే రాహుల్‌గాంధీని ప్రధానిగా చేసుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలపై ఉందని కాంగ్రెస్ పార్టీ రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి పూల భాస్కర్ అన్నారు. ఆయన మంగళవారం జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులకు విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేయడం జరిగిందన్నారు. గత 20 ఏళ్లుగా రాజకీయాలలో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ పార్టీ ఆదేశానుసారం ప్రజా ఉద్యమాలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేస్తూ అన్ని మండలాలలో అధ్యక్షులు నియామకం చేసి కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో దేశంలో రాహుల్ గాంధీ ప్రధాని చేసుకొని ఆంధ్రప్రదేశ్లో అధికారంలోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యమన్నారు.

రాజంపేటలో వైసీపీ జెండా ఎగురవేస్తాం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాజం పేట పార్లమెంటు అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డిని భారీ విజయంతో గెలిపించుకొని రాజంపేటలో వైసీపీ జెండా ఎగురవేస్తామని ఒంటిమిట్ట మండల వైసీపీ యువ నాయకులు సిగి రమణారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన గల్ఫ్ (కువైట్) చరవాణిలో విశాలాంధ్రతో మాట్లాడుతూ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి రాష్ట్రంలో చేసిన సంక్షేమ పథకాలు చూసి తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, అస్సాం తదితర రాష్ట్రాల ముఖ్యమంత్రులు జగన్ ప్రవేశపెట్టిన పథకాలనే కాపీ కొట్టారని ఆయన జోష్యం చెప్పారు. దేశంలో మేధావులందరు జగన్ మోహన్‌రెడ్డి చేసిన సంక్షేమ పథకాలకు కితాబిచ్చారన్నారు. ప్రత్యేకంగా వాలంటీర్ వ్యవస్థను పెట్టి ప్రతి 50 కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలను తెలుసుకునేలా చేసిన ఘనత జగన్‌దేనన్నారు.

టీడీపీ గెలుపునకు శ్రమించండి: ఇన్‌చార్జి భూపేష్

తెదేపాలో పలు కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ముద్దనూరు రోడ్డులోని న్యూ కాలనీకి చెందిన పలు కుటుంబాలు మంగళవారం తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి సమక్షంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. ఈ సందర్భంగా వారికి భూపేష్‌రెడ్డి పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యకర్తల సమస్యల పరిష్కారంలో తాను ముందుంటానని జరుగనున్న ఎన్నికల్లో శ్రమించడం ద్వారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని సూచించారు. ఈ సందర్భంగా భూపేష్ ముందస్తు మేనిఫెస్టోలోని భవిష్యత్‌కు గ్యారెంటీ పథకాలపై వారికి అవగాహన కల్పించడంతో పాటు చేకూరు ప్రయోజనాలను వివరించారు. పార్టీలో చేరిన వారిలో చిట్టిబోయిన రమణా యాదవ్, గణేష్ యాదవ్, ఖాసిం పీరా, సురేంద్ర, శీను, హరి, వెంకటేష్, మున్నా, ఇమామ్‌లుతో పాటు పలు కుటుంబాలు ఉన్నాయి. ఈ సందర్భంగా నేతలకు బాణాసంచా పేలుళ్లతో ఘన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల పర్యవేక్షకులు చదిపిరాళ్ల జయరామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, పట్టణ, మండల బాధ్యులు సంజీవరెడ్డి, మాలేపాడు మోహన్‌రెడ్డి, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమమే ఎంప్లాయిస్ యూనియన్ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి) ఉద్యోగులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న కడప జోనల్ అధ్యక్ష, కార్యదర్శులు కుమార్, రాజశేఖర్ మాట్లాడుతూ పి.టి.డి ఉద్యోగులకు ఇ.హెచ్.యస్ లో వైద్య సౌకర్యం అందడం లేదని అత్యవసర పరిస్థితులలో ప్రవేటు ఆసుపత్రులలో చికిత్సలు చేసుకుంటు న్న వారికి మెడికల్ బిల్లులు చెల్లించకుండా పెండింగు పెడుతున్నారని, కండక్టర్లు,డ్రైవర్లకు,మెంటినెన్సు సిబ్బందికి చెల్లించాల్సిన నైట్ ఔట్ అలవెన్సు, ఇన్సెంటివ్ లు చెల్లించేలా చూడాలని, అన్ని డిపోలలో అర్హులైన వారందరికీ పెండింగ్ లో ఉన్న ఏ.ఏ.ఎస్ ఇంక్రిమెంట్లను కలపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులకు విలీనంకు ముందున్న విద్యార్హతల ప్రకారమే అన్ని క్యాటగిరిల ఉద్యోగులకు పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ స్టేట్ సెక్రటరీ సుబ్బారాయుడు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కార్యదర్శులు బోసుబాబు, రామమూర్తిలు ఏపీజేఏసీ అమరావతి మహిళా కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పద్మావతి, అసిస్టెంట్ సెక్రటరీ శాంతకుమారి, జోనల్ నాయకులు నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, రామలింగారెడ్డి, రీజినల్ నాయకులు ప్రతాప్ రెడ్డి, డిపో నాయకులు రమణ, ఎస్.యన్.కె.రెడ్డి, ఏ.ఎస్. వాసులు, కుళాయప్ప మహిళలు, పాల్గొన్నారు.

నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక: ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. డిపో గౌరవ అధ్యక్షులుగా డి.గోపాల్, డిపో అధ్యక్షులుగా పి.వెంకటేశ్వర్లు, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ గా బి.సి.శేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆర్.సుధాకర్ రెడ్డి, డిపో కార్యదర్శిగా వి.రఘునాథరెడ్డి ను గ్యారేజ్ సెక్రటరీగా ఎస్.మక్బుల్ బాషా, ట్రెజరర్ జి.గంగాధర్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

టీడీపీని ఆశీర్వదించండి

భూపేష్ సతీమణి జ్యోతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండలంలోని చిన్నదండ్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల పాతగోపులాపురం, కొత్తగోపులాపురం, మేకలబాలాయపల్లె గ్రామాలలో మంగళవారం టీడీపీ నియోజకవర్గ బాధ్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి సతీమణి జ్యోతి, తల్లి సరస్వతమ్మ స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి బాబు షూరిటీ -భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గడప గడపకు వెళ్లి మినీ మేనిఫెస్టోలోని అంశాలను వివరించారు. జరగనున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ద్వారా ప్రతి కుటుంబానికి పెద్ద ఎత్తున ప్రయోజనం చేకూరుతుందని తెలియజేశారు. ఆయా ఇళ్ల వద్ద మహిళలు వీరికి సాదర స్వాగతం పలికి ఆప్యాయంగా పలుకరించడం కనిపించింది. చంద్రబాబును ముఖ్యమంత్రిగా, భూపేష్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. వీరి వెంట స్థానిక నాయకులు సుధాకర్‌రెడ్డి, నల్లపురెడ్డి, రామచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, పవన్ కుమార్‌రెడ్డి, ఎరుకలయ్య, పెద్ద ఎరుకలయ్య, రామకృష్ణారెడ్డి, గోపాల్, లక్ష్మీనారాయణరెడ్డి, వెంకటరామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకటేష్, మురళీమోహన్‌రెడ్డి, గిడ్డయ్య, శంభుడు, దస్తగిరి, నాగేంద్ర, కృష్ణారెడ్డి, మునిస్వామి, చిన్నవెంకటయ్య పాల్గొన్నారు.

టీడీపీలో పలువురి చేరిక

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక రైల్వే గేట్ సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారంరాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో పలు కుటుంబాలు టిడిపిలో చేరారు. మండల పరిధిలోని రామాపురం గ్రామం చెందిన మోహన్ ఆధ్వర్యంలో బీసీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానం చారు ఈ కార్యక్రమంలో మాజీ మండల ఉపాధ్యక్షుడు వాసుదేవ రెడ్డి ఐటీడీపీ సభ్యులు పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థిని కలిసిన మైనార్టీ నాయకులు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంను టీడీపీ మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ చాన్ బాషా, వాణిజ్య విభాగ కార్యదర్శి పఠాన్ ఫయాజ్ ఖాన్,లు తన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మీరుతో పాటు మైనారిటీ నాయకులు సయ్యద్ ఖాదర్బాషా, అజ్జిం, జక్రియ, షేక్ ఇస్మాయిల్, ఖాదర్ భాషా, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వేముల మండల సమావేశం

విశాలాంధ్ర-పులివెందుల: వేముల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ చల్లా గంగాదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీవో ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో అన్ని రంగాలపై చర్చ ఉంటుందన్నారు. ప్రాధాన్యతగల సమావేశానికి ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షుడిగా అమీర్‌బాషా

విశాలాంధ్ర-పులివెందుల: టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షుడిగా రాగిపేట అమీర్‌బాషా నియమితుల య్యారు. ఆ మేరకు టీడీపీ పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి బిటెక్ రవి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు మల్లేల లింగారెడ్డి ఆధ్వర్యంలో నియామక ఉత్తర్వులు వెలువడినట్లు ఆ పార్టీ వర్గీయులు వెల్లడించారు. అమీర్ మాట్లాడుతూ టిడిపిలో నా సేవలకు గుర్తింపుగా ఈ పదవి లభించిందన్నారు. తనకు అప్పగించిన పదవి పట్ల చిత్తశుద్ధితో అంకితభావంతో టిడిపికి విశిష్ట సేవలు అందిస్తానన్నారు. అలాగే టిడిపి కేడర్ మరింత పటిష్టత కోసం కృషి చేస్తానన్నారు. రాబోవు ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని అమీర్ వెల్లడించారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలపై ఎండగట్టేందుకు అవకాశమిచ్చిన ఇన్‌చార్జి బిటెక్ రవి, జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి, సహచర మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అక్కులుగారి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన పాలక మండలి సభ్యులకు దరఖాస్తులు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో వెలసిన మిట్టమల్లేశ్వరస్వామి, రంగనాథస్వామి ఆలయాలకు సంబంధించిన నూతన పాలక మండలి సభ్యుల నియామకం కోసం దరఖాస్తులను ఆహ్వానించనున్నట్లు ఈవో వెంకటరమణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో వెలసిన అంకాలమ్మగుడి, వేముల మండలం నల్లచెరువుపల్లి సమీపంలో మోహనగిరిపై వెలసిన భైరవక్షేత్రం ఆలయాలకు కూడా ధర్మకర్తల మండలి నియామకం చేపట్టినట్టు తెలిపారు. మరిన్ని వివరాలకు మిట్టమల్లేశ్వరస్వామి కల్యాణ మండపం నందు తనను సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్

విశాలాంధ్ర- లింగాల: మండ లంలోని పార్న పల్లె, కర్నపాప య పల్లె, వెలిదం డ్ల, లింగాల గ్రామాలల్లోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం తహశీల్దార్ జమానుల్లాఖాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలను సిద్ధంచేస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల మౌలిక వసతలను గుర్తించి వాటి కొరత తీర్చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సురేంద్ర పాల్గొన్నారు.

బి.మఠం తహసీల్దార్‌గా శివరామన్

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల రెవెన్యూ తహసీల్దార్‌గా శివరామన్ మంగళ వారం బాధ్యతలు చేపట్టారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల అధికారి ఆదేశాలు మేరకు చిత్తూరు జిల్లా నుండి రెవెన్యూ డివిజన్‌లో పనిచేస్తూ అధికారుల ఉత్తర్వుల మేరకు బ్రహ్మంగారి మఠం తహసీల్దార్‌గా బాధ్యతలను 1987 మదనపల్లె సబ్ కలెక్టర్ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్‌గా వివిధ మండలాలలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌గా పని చేశారు. సీనియర్ అధికారిగా పనిచేయడం జరిగిందని, ఇప్పు డు బ్రహ్మంగారి మఠం పుణ్యక్షేత్రానికి పనిచేయడం వరంగా భావిస్తున్నానని, అయితే ఉద్యోగ రీతిలో తనకు హెల్త్ పరంగా సరిలేని వలన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ డివిజన ల్ రిక్వెస్ట్‌తో బదిలీ వెళ్లిపోవడం జరుగుతుందని ఆయన స్థానానికి కడప ఆర్డీఓ కార్యాలయం ఆఫీసు నుండి రాజేశ్వరి వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ సువర్ణదేవి జమ్మలమడుగుకు బదిలీ చేయడంతో ఆమె స్థానం తహసీల్దార్‌గా శివరామన్ బాధ్యతలు చేపట్టారు.

ప్రజాకంటక ప్రభుత్వాలను గద్దెదింపుదాం

సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మండిపాటు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రజాకంటక ప్రభుత్వా లైన కేంద్రంలోని బీజేపీని రాష్ట్రంలోని వైసీపీని గద్దెదించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ప్రజలకు పిలుపు నిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజాకంటక విధానాలను అమలుపరుస్తూ ప్రజలకిచ్చిన ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలిచ్చిందని మండిపడ్డా రు. నల్లధనం వెలికితీత, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పన వంటి హామీలకు మంగళం పాడిం దని చంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యంత నిరంకు శంగా మూడు వ్యవసాయ నల్లచట్టాలను తీసుకువచ్చి రైతాంగ ఆగ్రహాన్ని బీజేపీ చవిచూసిందన్నారు. రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం రైతాంగ సమస్యల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని గుర్తుచేశారు. రాష్ట్రంలోని 19 జిల్లాల పరిధిలోని 477 మండలాల్లో కరువు విలయతాండవం చేస్తుంటే కేవలం 103 మండలాలను మాత్రమే కరువు ప్రాంతా లుగా ప్రకటించి చేతులు దులుపుకోవడం అన్యాయ మన్నారు. గత ప్రభుత్వ హయాంలో వేల కోట్లు వెచ్చిం చి నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు పంపిణీ చేయకుండా కక్షపూరిత వైఖరి అవలంబించడం దిగజా రుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. పట్టణాలకు సుదూరంగా నివాస యోగ్యం కాని ప్రాంతాలలో జగనన్న కాలనీల పేరుతో కేవలం సెంటు స్థలాన్ని కేటాయించి నాసిరకంగా ఇళ్లను నిర్మించడం అన్యాయ మన్నారు. జగనన్న కాలనీ ల్లో అంతులేని అవినీతి జరుగు తోందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ ఎన్నికల్లో గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎం.వి. సుబ్బారెడ్డి, ద్రవిడ సురేష్, యోహాన్ పాల్గొన్నారు.

ప్రభుత్వం దివ్యాంగులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని అనిబిసెం ట్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణం లో దివ్యాంగుల సమస్యలపైన లెటర్ రాసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి పంపారు. ప్రభుత్వం దివ్యాం గులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పెద్దఎత్తున సహాయ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని అభినందిస్తున్నట్లు అన్నారు. అన్ని సామాజిక వర్గాల్లో వెనుకబడిన వర్గం దివ్యాంగులు అని, అంగవైకల్యం గల విభిన్న ప్రతిభావంతులకు చేయూతనందించడం, పేదల కోసం అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం గుఇంరి దృష్టి సాధించి ఆదుకోవాలని కోరారు. వృద్ధులు, వితంతువుల కు, ఒంటరి మహిళల పెన్షన్ 3వేలు పెంచిన ప్రభుత్వం పెరిగిన నిత్యావసరా వస్తువులను దృష్టిలో పెట్టుకొని దివ్యాంగుల సంక్షేమం గురించి ఆలోచించి దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. 80శాతం పైబడిన దివ్యాం గులు అనేక రకాల రోగాలతో బాధపడు తున్నారని, వారికి ఆరోగ్య పింఛన్ కింద రూ. 10వేలు మంజూరు చేయాలని, 80శాతం కంటే తక్కువ వైకల్యం కలిగిన వారికి కనీస పెన్షన్ వారికి రూ.6వేలు మంజూరుచేయా ల న్నారు. గ్రామ, వార్డు సచివాల యంలో పనిచేస్తున్న శారీరక దివ్యాంగ వాలంటీర్లకు ప్రభుత్వం ఉచితంగా త్రీవీలర్ పెట్రల్ మోటారు వాహనాలను పంపిణీ చేయాలని, దివ్యాంగులు అందరికి ప్రత్యేకంగా 35 కేజీల అంత్యోదయ కార్డులు మంజూరుచేయాలని, ఆర్టీసి బస్సుల్లో దివ్యాంగులం దరికి పాసులు ఇవ్వడమే కాకుండా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, దివ్యాంగుల హక్కు చట్టం 2016 అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు వై.చలపతిరావు, ఉపాధ్యక్షు లు ఖాజా మొహిద్దీన్, అబ్దుల్ రషీద్, యదార్థుడు, కొండమ్మ, లక్ష్మి, సూరయ్య, మహేష్ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట బికెఎంయు ధర్నా

విశాలాంధ్ర-బద్వేలు : గోపవరం మండలంలోని పలు గ్రామాలలో అర్హులైన వ్యవసాయ కూలీలకు మూడు సెంట్లు స్థలం మూడెకరాల ప్రభుత్వ భూమి మంజూరు చేయాలని అనేక దఫాలుగా రెవిన్యూ అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ స్పందించకపోవడం తో బేతాయపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 15 57 నందు నిన్నటి రోజున ఎర్రజెండాలు పాతి తరసన వ్యక్తం చేయగా అది జీర్ణించుకోలేని అధికార పార్టీ నాయకులు రాత్రికి రాత్రి గుడిసెలు పీకేసి జెండాలు కాల్చివేయడం దుర్మార్గమైన చర్య అని ఆ దుండగులను తక్షణమే అరెస్టు చేయాలని వారిపై కేసు నమోదు చేయాలంటూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గోపవరం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ దళిత కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగే వెంకటరమణ మాట్లాడుతూ అర్హులైన వ్యవసాయ కూలీలకు ప్రభుత్వ బంజరు భూమి ఇంటి స్థలం కేటాయించాలని అనేక సార్లు అధికారులకు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ స్పందించక పోవడంతో నిన్నటి రోజున జాతీయ రహదారి పక్కన ఉన్న సర్వే నెంబర్ 15 57 నందు ప్రభుత్వ భూమిలో భూ పోరాటానికి పిలుపు ఇవ్వగా స్వచ్ఛందంగా వ్యవసాయ కూలీలు పేదలు వచ్చి ఆ భూమి నందు జెండాలు పాతగా కడుపు మండిన రెవిన్యూ అధికారులు పోలీసులతో బెదిరించడం కారణంగా దీని అరసుగా చూసుకున్న అధికార పార్టీ నాయకులు రాత్రివేళ గుడిసెలు తొలగించి జెండాలు తొలగించడం దుర్మార్గ మైనచర్యని తక్షణం వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఒక వారం లోపు అర్హులైన పేదలందరికీ వ్యవసాయ కూలీలకు ఇళ్ల స్థలాలు ప్రభుత్వ బంజరు భూములు మంజూరు చేయకపోతే అన్ని గ్రామాల నుంచి పేదలను సమీక రించి గుడిసెలు వేస్తామని ఆయన తెలిపారు కొత్తగా వచ్చిన తాసిల్దార్ గారు కింది స్థాయి అధికారులు చేస్తున్న అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వ భూములను కాపాడాలని వారుసూచించారు ధర్నా అనంతరం ఆర్ఐ కి వినతి పత్రం ఇవ్వడం జరిగి నది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్య దర్శి చంద్రమోహన్ రాజు గోపవరం మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్య దర్శులు పెంచలయ్య షేక్ ఖాదర్ బాషా నాయకులు పెంచలయ్య నరసింహులు పాల్గొన్నారు.

చంద్రబాబు రాష్ట్రానికి పట్టిన శకుని

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి పట్టిన షాకింగ్ అని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ అన్నారు...స్థానిక వైయస్ఆర్ సిపీ కార్యాలయం లో ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముమ్మాటికి అర్జునుడేనని, ప్రతిపక్షాలు పన్నుతున్న కుట్రలను ఛేదించగల సామర్థ్యం ఉన్న నాయకుడు అన్నారు. చంద్రబాబు నిత్యం కుట్రలు ,కుతంత్రాలతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారన్నారు. చంద్రబాబును ప్రజలు ఎవరు నమ్మడం లేదని, రాబోయే ఎన్నికల్లో ఆయనకు తగిన గుణ పాఠం చెబుతారన్నారు .టిడిపి జనసేన, బిజెపి, కాంగ్రెస్ అన్ని కలిసి వచ్చిన వైఎస్ఆర్‌పి ఒంటరిగా పోటీ చేసి అత్యధిక స్థానాలు గెలుపొందడం ఖాయం అన్నారు .తద్వారా మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోవడం తథ్యమన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే ఆర్థికాభివృద్ధి తోపాటు సమాజాభివృద్ధి సాధ్యమని యంగ్ మెన్స్ క్రిష్టియన్ అసోసియేషన్ (వైఎంసిఏ) సౌత్ ఈస్ట్ ఇండియా రీజనల్ చైర్మన్ డాక్టర్ రోలాండ్ విల్లియమ్స్, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ బెట్టి విలియమ్స్ లు అన్నారు. మంగళవారం స్థానిక నభీకోట లోని రోసమ్మ మైనారిటీ ఎడ్యుకేషన్ అండ్ జియాన్ కళాశాల కస్పాండెంట్ వైఎంసిఏ కర్నూలు ప్రాజెక్టు చైర్మన్ రాజా రత్నం ఐజాక్, జిల్లా అధ్యక్షుడు కె పద్మాకర్ ఐజాక్ ఆధ్వర్యంలో మహిళా సాధికారత, రీజనల్ ఉమెన్ అండ్ జెండర్ అసెంబ్లీ నిర్వహించారు .ఈ కార్యక్ర మానికి రాష్ట్రం నలుమూలల నుండి ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐ జాక్ మాట్లాడుతూ మహిళలు ఇంటికి పరిమితం కాకుండా రాజకీయాల్లో రాణించాలన్నారు. కాగా పద్మాకర్ ఐజాక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది రాజారత్నం ఐజాక్ ను సన్మానించారు. ఇందులో వైఎస్ చైర్మన్ టిఈ కృపానంద్, వైఎస్ చైర్ పర్సన్ జెన్నిఫర్ విక్టోరియా, సునీల్ కుమార్ పాల్గొన్నారు.

ఎస్ఐని కలిసిన టీడీపి, జనసేన నాయకులు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండలానికి నూతనంగా ఎస్ కే యం హుస్సేన్ స్థానిక పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి జనసేన నాయకులు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి దామోదర్ నాయుడు, సీనియర్ నాయకులు ఎర్రం నాయుడు, మైనార్టీ నాయకులు మేకల మహబూబ్ బాషా, జనసేన జిల్లా నాయకులు రామ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర జిల్లా విజేతలకు రూ.50 వేలు బహుకరణ

విశాలాంధ్ర-గుర్రంకొండ :ఆడుదాం ఆంధ్ర క్రీడలలో గుర్రంకొండ చెందిన యువత జిల్లా క్రికెట్ టీంలో విజేత లుగా నిలిచి తమ ప్రతిభను చాటారు. ఈ విషయాన్ని జడ్పిటిసి సప్రీమ్ ముక్తియార్ రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ హరీష్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో సంతోష వ్యక్తపరిచారు. జిల్లా విజేతలుగా నిలిచిన గుర్రంకొండ యువతకు రూ.50 వేల ను బహుకరిం చారు. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ తమ సమస్యను ఆర్థికంగా తీర్చినందుకు జడ్పిటిసి సప్రీమ్ ముక్తియార్ రాష్ట్రమైనింగ్ డైరెక్టర్ హరీష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రంకొండ ఉపసర్పంచ్ మురళి టీవీ గయాజ్ రజాక్ యువత పాల్గొన్నారు.

దళితుల భూముల్లో ప్రభుత్వ భవన నిర్మాణమా.!

విశాలాంధ్ర-మదనపల్లె రూరల్ :జీవనోపాధికి దళితులకు కేటాయించిన భూముల్లో ప్రభుత్వ భవన నిర్మాణాన్ని చేపట్టి, పేదోడి కుటుంబాన్ని రోడ్డుమీదకు తేవాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వ అధికారులు ఉపసంహరించుకోవాలని మాలమహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమలాసుదర్శనం డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మాలమహానాడు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో యమలాసుదర్శనం మాట్లాడుతూ...మదనపల్లె మండలం బసిని కొండ గ్రామం సర్వేనెం.235/3లో 2.05 ఎకరాల విస్తీర్ణం సాగుభూమిని కొండామర్రి దళితవాడకు చెందిన వెంకటమ్మ భర్త నరసింహులు పేరుపై పట్టా, పాస్‌బుక్ పొందడం జరిగిందన్నారు. నాటి నుంచి వారు భూమిని సాగుచేసుకుంటూ, మామిడిచెట్లు నాటి అంతరపంటలు వేసుకుంటున్నారన్నారు. ఇటీవల రెవెన్యూసిబ్బంది మున్సిపల్ కార్యాలయాన్ని నిర్మించేందుకు ప్రభుత్వస్థలాలను గుర్తిస్తూ, సర్వేనెం.235/3కి బదులుగా 253/5 విస్తీర్ణం 1.53 సెంట్లు, 235/7లో 0.27 సెంట్లు జమీనుగా మార్చుచేశారన్నారు. ఈ భూమికి సమీపాన నేషనల్ హైవేకు పక్కన ఒకచోట ఏడుఎకరాలు, మరోచోట ఐదుఎకరాలు డీకేటీ భూమి ఉన్నప్పటికీ, వాటి జోలికివెళ్లకుండా, కేవలం నిరుపేద మాల కుటుంబానికి చెందిన వెంకటమ్మ భూమిని స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నారన్నారు. ఈ విషయమై ఎస్సీ కమీషన్ చైర్మన్ ద్వారా రెవెన్యూ డివిజనల్ అధి కారి, వారి నుంచి మండల తహసీల్దార్‌కు చట్టపరంగా దళితుల భూములను అవసరాలకు వాడరాదని లేఖ ద్వారా తెలిపారన్నారు. ఒకవైపు ప్రభుత్వ గెజిట్, మరోవైపు ఎస్సీ కమీషన్ ఆపుదల చేయాలని కోరుతున్నప్పటికీ రెవెన్యూ, మున్సి పల్ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అధికారులు ఈ విషయమై పునరాలోచన చేయకపోతే, తదుపరి చర్యలకు ఉన్నత అధికారులను ఆశ్రయిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుండామనోహార్, జిల్లా అధికార ప్రతినిధి మల్లెల మోహన్, లక్ష్మీపతి, మోహన్‌కృష్ణమూర్తి, అప్పయ్య, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

గోడ గడియారాల కంటైనర్ స్వాధీనం

విశాలాంధ్ర-రామసముద్రం : గోడ గడియారాల కంటైనర్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు రామసముద్రం ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎలవానెల్లూరు పంచాయతి, అనపల్లె. కొత్తూరు వద్ద అన్నమయ్య జిల్లా, ఎస్పీమదనపల్లె డి.ఎస్.పిఆదేశాలు సూచనల మేరకు తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేశారు. కర్ణాటక వైపు నుండి ఆర్ జె జి114509 అను నెంబరు గల కంటైనర్ రాగా దానిని ఆపి తనిఖీ చేయగా అందులో పార్సిల్ బాక్సులు ఉన్నట్లు గుర్తించారు. బాక్సులలో 6864 గోడ గడియారాలు వుండి వాటిపై పుంగనూరుకి చెందిన భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ ఫోటో పార్టీ గుర్తుకి ఓటు వేయమని ప్రింట్ చేసి ఉన్నట్లు చెప్పారు, రాబోవు ఎన్నికలలో ఓటర్లు ప్రలోభ పెట్టే విధంగా ఉన్నందున వాటిని తదుపరి చర్యకై స్వాదీన పరచుకున్నట్లు తెలిపారు.

నాటు సారా విక్రయిస్తున్న నిందితుడు అరెస్టు

విశాలాంధ్ర-మదనపల్లి :నాటు సారా విక్రయిస్తున్న నిందితున్ని ఎస్ఈబి పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి అరెస్టుకు సంబంధించి మదనపల్లి సెబ్ సీఐ రమేష్ రెడ్డి కథనం మేరకు వివరాలు .. మండలంలోని మొలకలదిన్నెకు చెందిన రెడ్డెప్ప(50) మంగళవారం అక్రమంగా నాటు సారా విక్రయిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. ఈ మేరకు సిబ్బందితో వెళ్లి, రెడ్డప్ప ఇంట్లో సోదాలు నిర్వహించి, అమ్మకానికి. సిద్ధంగా ఉంచిన 45లీటర్ల నాటు సారాను సీజ్ చేసి అరెస్టు చేసామని సీఐ తెలిపారు.

ప్రియురాలు మోసం చేసిందని యువకుడి ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-మదనపల్లి :ప్రియురాలు మోసం చేసిందని ప్రియుడు వాస్మోల్ తాగి ఆత్మహత్యకు యత్నించిన ఘటన కురుబలకోట మండలంలో మంగళవారం ఉదయం జరిగింది. పోలీసుల వివరాల మేరకు.. అంగళ్లుకు చెందిన సాయికిశోర్ (26) అదే ఊరికి చెందిన ఓ యువతిని ప్రేమించాడు. ఆమెకు మరొకరితో పెళ్లి అయ్యింది. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన ప్రియుడు పాయిజన్ తాగాడు. మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో చేరాడు. పరీక్షించిన డాక్టర్లు మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటూ ఉన్నాడు. కేసు దర్యాప్తులో ఉందని ముదివేడు పోలీసులు తెలిపారు.

చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకి ఉద్యోగ కల్పించాలి

మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, సురేష్ కుమార్

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్ : మదనపల్లి మున్సిపాలిటీలో ఔట్సోర్సింగ్‌లో నాన్‌పీహెచ్ వర్కర్లుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల మరణిం చిన, రిటైర్మెంట్ అయిన కార్మికుల స్థానా లలో వారి కుటుంబ సభ్యులను నియమించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు. సురేష్ కుమార్ కోరారు. మదనపల్లి మున్సిపాల్టీ నందు అనేక సంవత్సరాలుగా ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికులు విపత్తులలోను ప్రాణాలకు వెరవక ప్రజలకు పౌర సేవలకు ఆటంకం కలగకుండా పనిచేస్తూ స్తున్న విషయంఇటీవల కార్మికులు రిటైర్మెంట్ కార్మి కులు మరణించారు. వారి కుటుంబసభ్యులకు తిరిగి పనులను కల్పించాల్సిందిగా రాష్ట్ర వ్యాప్తంగా అమలౌతున్న పద్ధతుల్లోనే పలుదఫాలు కోరారు. కానీ జనవరి 30వ తారీఖున మదనపల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో జరిగినటువంటి కౌన్సిల్ తీర్మా నంలో ఎవరైతే మేముకోరిన కార్మికుల కుటుంబసభ్యులకు కాకుండా వారి స్థానాల్లో కొత్తవారికి అవకాశం ఇవ్వడం సరైనది కాదని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ భావిస్తున్నాము. కార్మికులు 30,40 సంవత్సరాల నుంచి మున్సిపాలిటీ సేవలందిం చారు.వారి కుటుంబ సభ్యులకు పనులు కల్పించడంలో యూనియన్‌తో సంప్రదించ కుండా, సొంత నిర్ణయాలతో వారికి కొత్త వారికి అవకాశం ఇవ్వడం ఎంత వరకు సమంజసమన్నారు. తమరు ఒక్కసారి ఆలోచించండి.కనుక మేము తమరిని కోరేది ఏమనగా కౌన్సిల్ లో వర్కర్స్ కుటుంబానికి నష్టం కలిగేలా చేసిన ఆమోదాన్ని రద్దు చేసి చనిపోయినా రిటైర్మెంట్ అయిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలను కల్పిం చాలని మదనపల్లి మున్సిపల్ కమిషనర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నాగరాజు,వాసు, గణేష్,శ్రీనాథ్, నాగరాజు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీనాథ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-పీలేరు: తెలుగుదేశం పార్టీ ప్రముఖ నేత కొత్త పల్లి శ్రీనాథ రెడ్డి పుట్టినరోజు వేడుకలు పండుగ వాతావరణంలో జరిగాయి.పీలేరు పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ శ్రేణులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు.వారు మాట్లాడుతూ కొత్తపల్లి శ్రీనాథ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయన భవిష్యత్తులో మరింత ఎత్తుకు ఎదిగి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు అభిమానులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికి ఆరోగ్యం

విశాలాంధ్ర-పీలేరు :వ్యాధుల వ్యాప్తి అడ్డుకట్టకు మేలైన ఆరోగ్యసేవ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అని, ప్రతి ఒక్కరు సేవల్ని సద్వినియోగం చేసుకుని మేలైన జీవనం స్వంతం చేసుకోవాలని జిల్లా జగనన్న ఆరోగ్యసేవలు, జిల్లా టీకాల నిర్వహణ అధికారిని డాక్టర్ ఉష్శశ్రీ తెలిపారు.మంగళవారం తలుపుల పి.హెచ్.సి ప్రధాన వైద్యాధి .కారి డాక్టర్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో బొడుమల్లువారిపల్లి నిర్వహి స్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని డాక్టర్ ఉష్శశ్రీ పర్యవేక్షించి,సిబ్బంది నమోదు చేస్తున్న ఆన్‌లైన్ లో ఆరోగ్య సేవల్ని తనిఖీ సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చిన్నపాటి సమస్యలతో ఉన్న 405 మంది చికిత్స నిర్వహించి మందులు ఇవ్వగా ముగ్గురిని వివిధ ఆసుపత్రికి మేలైన చికిత్సకు రెఫరల్ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ రెడ్డి సాధారణ వ్యాధులు,డాక్టర్ శివయ్య చిన్నపిల్లల వ్యాధి నిపుణులు,శ్రీదివ్య చెవి ముక్కుగొంతు వ్యాధినిపు ణులు, కంటి సమస్యల నిపుణులు వారిచే ఆరోగ్య సేవలు నిర్వ హించారు. సచివాలయ అధికారులు,ఆరోగ్య అధికారులు పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలనకు కృషి చేయాలి

విశాలాంధ్ర-పీలేరు: పిల్లల భవిష్యత్తు ప్రయోజనాలకు ఆటంకం కలిగించే ఆరోగ్యసమస్యలకు నులిపురుగుల వ్యాప్తి ఒక ప్రధాన కారణమని పిహెచ్‌సి తలుపుల వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ అన్నారు.మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తలుపులలో నిర్వహించిన "ఆశా -డే" సందర్భంగా 9న నిర్వహించబోయే డీ-వార్మింగ్ డే , గోడపత్రికల ఆవిష్కరణ నిర్వహించారు.ఈకార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, యం పి హెచ్ఇఓ శ్రీనివాసులు పర్యవేక్షకులు కుసుమ,ఏ యన్ యం.లు,సి హెచ్.ఓ లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఉచిత కంటి వైద్య శిబిరానికి ఆదరణ

విశాలాంధ్ర-బి.కొత్తకోట : మదనపల్లి లయన్స్ క్లబ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం బి కొత్తకోటలోని శ్రీ మధుర మీనాక్షి డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరంకు ఆదరణ లభించింది. ఈ శిబిరంకు 59 మంది కంటి పరీక్షలు చేసుకోగా వీరిలో 21 మందికి సర్జరీ అవసరమని మరిన్ని పరీక్షలు చేయాలని లైన్స్ క్లబ్ ఆసుపత్రికి వారి వాహనంలో తీసుకువెళ్లారు. మిగిలిన వారికి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మెడిసిన్ కళ్ళు జోడులు అందించారు. అలాగే కళాశాల విద్యార్థులు అధ్యాపకులు కంటి పరీక్షలకు చేసుకున్నారు .ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ సంబంధించి డాక్టర్ అనిల్ మాట్లాడుతూ బీ కొత్తకోటలో ఉచిత కంటి వైద్య శిబిరానికి మంచి ఆదరణ లభించిందన్నారు.లయన్స్ హాస్పిటల్‌లో ఉద్యోగులకు ఈ హెచ్ ఎస్ ద్వారా వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని విని యోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆసుపత్రి సిబ్బంది మధుర మీనాక్షి కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ నరేంద్ర, బి శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షమీమ్ అస్లాం సేవలకు తగిన గుర్తింపు

విశాలాంధ్ర - మదనపల్లి :ఏపి ఎండిసి చైర్ పర్సన్ గా రెండవ సారి నియమితులైన షమీమ్ అస్లాం వైసిపి పార్టీ వీర విధేయురాలని మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకట చలపతి, మున్సిపల్ కౌన్సిలర్లు కొనియాడారు. మంగళవారం సాయంత్రం ఏపి ఎండిసి చైర్ పర్సన్ షమీమ్ అస్లాం స్వగృహంలో మున్సిపల్ కౌన్సిలర్లు, వైసిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా షమీమ్ అస్లామ్ సేవలను కొనియాడారు. అనంతరం ఏపి ఎండిసి చైర్ పర్సన్ షమీమ్ అస్లాం మాట్లాడుతూ తన మీద నమ్మకంతో రెండవ సారి ఏపి ఎండిసి చైర్ పర్సన్ గా నియమించడానికి సహకారం అందించిన సిఎం, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు పివి మిథున్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికలలో వైసిపి గెలుపుకు కృషి చేస్తామన్నారు.

మీకు మంచి జరిగితేనే ఓటు వేయండి :వైసిపి

విశాలాంధ్ర – చెన్నూరు : మీ కుటుంబానికి మంచి జరిగింటేనే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి, జగనన్నకు ఓటు వేయండి అని రాష్ట్ర అటవి శాఖ డైరెక్టర్ రామణ శ్రీలక్ష్మి, వైసిపి మండల కన్వీనర్ జిఎన్ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవులు పేర్కొన్నారు. మంగళవారం రామనపల్లె లో సిద్ధం సిద్ధం అంటూ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే వైసిపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురా వాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మన నాయకుడు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డిని ముచ్చటగా మూడోసారి గెలిపించుకుందామని పేర్కొన్నారు. రాబోవు ఎలక్షన్లలో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ప్రతి మహిళ ఆశీర్వదించాలని వారు కోరారు.

కేంద్రం నిధులతోనే రాష్ట్ర అభివృద్ధి

బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు వంశీకృష్ణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదు సంవత్సరాలుగా కేంద్ర నిధులు ఉపయోగించకుండా రాష్ట్రానికి ఏం చేశారన్న విషయాన్ని ప్రజలకు వివరించేందుకు సిద్ధమా? అని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు వంశీకృష్ణ ప్రశ్నించారు. మంగళవారం మీ సందర్భంగాకడప నగరంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి సిద్ధం బహిరంగసభలను పెడుతున్న తరుణంలో తొలుత తాము అడిగే ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆవాస్ యోజన పథకం కింద ఎన్ని గృహాలు నిర్మించిందో, రాష్ట్రం తరుపున ఎన్ని గృహాలు నిర్మించారో వెల్లడించాలన్నారు. అలాగే గ్రామీణ సడక్ యోజన పథకం కింద ప్రతి గ్రామానికి ఎన్ని రోడ్లు వేశామో చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. అసెంబ్లీని ప్రజా ప్రతినిధులను కాకుండా స్మగ్లర్లను పంపేందుకు వైసీపీ అధినేత కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యేలు తమ ప్రాంతాలను అభివృద్ధి చేశారనుకుంటే ఆయా ఎమ్మెల్యేలను మార్చాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఎలాంటి ప్రయోగాలు చేసినా లాభం లేదని అధికార పార్టీ నాయకులు తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్‌రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు బత్తల పవన్ కుమార్ జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ ఇతర నాయకులు, బీజేవైఎం ప్రతినిధులు పాల్గొన్నారు.

సుగవాసి ప్రసాద్ బాబుని కలిసిన

రాజంపేట ఆర్యవైశ్య సంఘం నాయకులు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో రాజంపేట నియోజకవర్గం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పాలప్రకాష్, సభ్యులు రాజంపేట తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంని మర్యాద పూర్వకంగా కలవడానికి వచ్చిన సందర్భంగా టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పాలప్రకాష్,లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు

విశాలాంధ్ర-రాయచోటి టౌన్:అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నాడు ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ధరణిధర ప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆన్లైన్ లో ఉండే సమయాన్ని తగ్గించి పౌష్టికాహారంతో 50 శాతం వరకు దృష్టిలోపాలను నివారించవచ్చని తెలియజేశారు. శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ జీవన యానంలో ఇంద్రియాలన్నింటి లో కళ్ళు ప్రధానమైనవన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, వివిధ విభాగాధిపతులు మరియు

ప్రైవేట్ రుణ యాప్‌ల ఉచ్చులో పడవద్దు

'నాబార్డు 'జిల్లా డిడిఎం బి. విజయ విహారి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : దైనందిన, వ్యాపార అవసరాల నిమిత్తం ప్రజలు ప్రైవేట్ రుణ యాప్ లను ఆశ్రయించి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని రుణ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని నాబార్డ్ జిల్లా డిడిఎం బి. విజయ విహారి పేర్కొన్నారు. రాయలసీమ హరిజన గిరిజన బ్యాక్వర్డ్ మైనార్టీ సేవా సమాజం ఆధ్వర్యంలో స్థానిక హోటల్ మయూర గార్డేనియా లో ఈరోజు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీఫండ్స్ సహకారంతో రైతు ఉత్పత్తి దారుల సంఘ సభ్యులకు 'పొదుపు ఖాతాదారుల ఆర్థిక విద్య' అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో నాబార్డు జిల్లా డిడిఎం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు .ప్రైవేట్ రుణ యాపుల ఉచ్చులో పడవద్దని సూచించారు. రుణాలు తీసుకున్న తర్వాత అధిక వడ్డీలు చెల్లించలేక, వారి వేధింపులు భరించలేక ఎంతో మంది ప్రజలు ప్రాణాలు తీసుకుంటున్నారని తెలిపారు. తక్కువ వడ్డీకే అనేక ప్రభుత్వ బ్యాంకులు వివిధ రుణాలను మంజూరు చేస్తున్నాయని తెలిపారు .ఇటీవల కాలంలో పెరిగిపోయిన సైబర్ నేరాల పట్ల ప్రజలు ,రైతులు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని రాణించాలన్నారు. సంపాదనతో పాటు సరైన పద్ధతులలో పొదుపు చేయడం కూడా అత్యంత ముఖ్యమన్నారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ బ్యాంకింగ్ కార్యకలాపట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆర్బిఐ డీఫండ్స్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. కెనరా బ్యాంక్ డివిఎం ఏవి రాజశేఖర్ మాట్లాడుతూ బ్యాంకులలో అన్ క్లైమ్డ్ డిపాజిట్లు పేరుకుపోతున్నాయని, ప్రభుత్వ సెక్టార్లో 36 వేల కోట్లు, ప్రైవేట్ సెక్టార్లో రూ 6 వేల కోట్లు కలుపుకొని 42 వేల కోట్లకు చేరుకున్నాయన్నారు. ఆర్ హెచ్ జి బి ఎం ఎస్ ఎస్ డైరెక్టర్ బి వి రత్నం మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ప్రజలకు, రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిండికేట్ బ్యాంక్ రిటైర్డ్ ఆర్ యమ్ ఎల్. రఘునాథరెడ్డి ,ఎస్బిఐ లైఫ్ రిటైర్డ్ ఏరియా మేనేజర్ కె. నాగరాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించాలి

- విద్యుత్ శాఖ టెక్నికల్ డైరెక్టర్ ఎన్.వి.సుబ్బరాజు

విశాలాంధ్ర-రాయచోటి: గ్రామీణ కామా పట్టణ ప్రాంతాలలో ఉన్న విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ విద్యుత్ సేవలను అందించాలని విద్యుత్ శాఖ టెక్నికల్ డైరెక్టర్ ఎన్.వి.సుబ్బరాజు పేర్కొన్నారు. మంగళవారం ఆయన రాయచోటి లోని విద్యుత్ శాఖ డివిజనల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పట్టణ గ్రామీణ ప్రాంత వినియోగదారులకు విద్యుత్ ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.అలాగే రైతులకు 9 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించాలని సూచించారు. వినియోగదారుల నుండి ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు.రైతులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడంతో పాటు 11 కె.వి లైన్లు ఓవర్ లోడ్ లేకుండా చూసుకోవాలన్నారు.అలాగే 33 కెవి లైన్లు మెయిన్టెనెన్స్ చేసుకుంటూ విద్యుత్ సరఫరా లో ఎటువంటి అంతరాయం లేకుండా ఎప్పటికప్పుడు చూసుకోవాలన్నారు.అలాగే విద్యుత్ బిల్లుల బకాయిలను నిర్లక్ష్యం చేయకుండా వసూలు చేయాలని,రైతులకు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతే సకాలంలో స్పందించి పునరుద్ధరించాలని ఆయన సూచించారు.అనంతరం రాయచోటి విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని సంబేపల్లి మండలం దేవపట్ల 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ను తనిఖీ చేసి,మండలంలోని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును ఇవ్వాలని రైతులకు వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ సరఫరా చేయాలని,రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చాంద్ భాషా, విజయకుమార్ రెడ్డి, రామచంద్రారెడ్డి, అకౌంట్ ఆఫీసర్ పాపయ్య,కమర్షియల్ ఏఈ నరేంద్రనాథ్ రెడ్డి,అన్ని మండలాల ఏఈలు,జేఈలు తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బాలలో వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-ఓబులవారిపల్లి : కస్తూర్బా పాఠశాలలో తగిన వసతులు కల్పించేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని చిన్న ఓరంపాడులో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలను ఏఐఎస్ఎఫ్ నాయకులు మంగళవారం పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చెన్నూరే బాలసుబ్రమణ్యం. సిపిఐ మండల కార్యదర్శి చింతలపూరీ నాగమ్మలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాల అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పాఠశాలలో ప్రిన్సిపాల్ లేకపోవడంతో అభివృద్ధి కుంటుపడిందని దుయ్యబట్టారు. ఈ స్కూల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ లకు చెందిన నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు అత్యధిక సంఖ్యలో ఉన్నారని వాపోయారు. అన్ని సమస్యలపై కస్తూర్బా గాంధీ పాఠశాలల అభివృద్ధి కొరకు జిల్లా విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మధు, రమణ. జీవన్ కుమార్ పాల్గొన్నారు.

బయోటెక్నాలజీలో మాధవికి వైవియు డాక్టరేట్

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ పరిశోధకురాలు ఎం.మాధవికి విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రకటించింది. బయోటెక్నాలజీ ఆచార్యులు పి. చంద్రమతి శంకర్ పర్యవేక్షణలో " మైక్రో ప్రొపగేషన్ అండ్ కన్జర్వేషన్ ఆఫ్ ఆర్కిడ్ స్పీసిస్ ఆఫ్ శేషాచల హిల్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ త్రూ ప్లాంట్ టిష్యూస్ కల్చర్" అనే అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని పరీక్షల విభాగానికి సమర్పించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మార్గదర్శకంలో ఏర్పాటైన నిపుణుల బృందం సిద్ధాంత గ్రంథాన్ని పరిశీలించి పిహెచ్డీ అర్హత ఉన్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఎం మాధవికి విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్ ఈశ్వర్ రెడ్డి డాక్టరేట్ నోటిఫికేషన్ జారీ చేశారు. మాధవి రాసిన పరిశోధన పత్రాలు పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురిత మయ్యాయి. డాక్టరేట్ అందుకున్న మాధవిని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, కుల సచివులు ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య, ప్రధానాచార్యులు ఎస్ రఘునాథ్ రెడ్డి బయోటెక్నాలజీ శాఖ అధ్యాపకులు స్కాలర్లు విద్యార్థులు అభినందించారు.

ఇంజనీరింగ్ విభాగంలో చనిపోయిన కార్మికుల

ఉద్యోగం వారి కుటుంబంలోనే ఇవ్వాలి

విశాలాంధ్ర–రాయచోటి టౌన్:చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకి ఉద్యోగ కల్పించాలని.. చనిపోయిన కార్మికుల ఉద్యోగం వెరేవాల్లకు ఇవ్వడం సరికాదు అని అన్నమయ్య జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అన్నమయ్య జిల్లా మునిసిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు.సురేష్ కుమార్ అందజేశారు. మదనపల్లి మున్సిపాలిటీలో ఔట్సోర్సింగ్ లో నాన్ హెచ్‌టీ వర్కర్లు గా విధులు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన, రిటైర్మెంట్ అయిన కార్మికుల స్థానాలలో వారి కుటుంబ సభ్యులను నియమించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు. సురేష్ కుమార్ కోరారు. రిటైర్డ్ ఐన మరియు మరణించిన కుటుంబసభ్యులకు తొలుత ప్రాధాన్యత ఇస్తూనే అదనపు వర్కర్లుగా ఇప్పుడు కౌన్సిల్ లో మీరు ప్రతిపాదించి ఆమోదించిన వారికి సెకండ్ లిస్ట్ లో చేర్చి వారికి కూడా పనులు కల్పించండి. అంతవరకు కౌన్సిల్ లో కొత్తగా ఆమోదించిన వారిని రద్దు చేసి బాధిత కుటుంబ సభ్యులకు పనులు కల్పించాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నాగరాజు .వాసు. గణేష్ .శ్రీనాథ్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రూ.45లక్షలు నగదు స్వాధీనం

విశాలాంధ్ర-బద్వేల్ : గోపవరం మండలం పిపి కుంట చెక్ పోస్ట్ వద్ద బద్వేల్ రూరల్ సిఐ విక్రమ సింహా ఎస్సై రవికుమార్ మంగళవారం తనిఖీ లు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నెల్లూరు నుండి బద్వేల్ కొస్తున్న ఆర్టీసీ బస్సులో ఒక వ్యక్తి వద్ద నుండి 45 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. ఆమెరకు డీఎస్పీ వంశీధర్ గౌడ్ తో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కువైట్ నుంచి వచ్చిన ఉండి డబ్బులుగా గుర్తించారు ఇతనికెల్లో దొరికిన నగదును ఐటి విభాగంకు అప్పగిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.

ఉలిమెల్లలో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - పులివెందుల: పట్టణ పరిధిలోని ఉలిమెల్ల గ్రామ సచివాలయ కేంద్రం పరిధిలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఆ ప్రాంతమంతా కలియతిరిగారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అంశంపై ఆరా తీశారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాలకు రాష్ట్ర వ్యాప్తంగా మంచి ఆదరణ లభించిందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు రమణారెడ్డి, వైసీపీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సుండుపల్లె ఎస్ఐగా ఎస్.కె. ఎం.హుస్సేన్ బాధ్యతలు

విశాలాంధ్ర -సుండుపల్లె : సుండుపల్లె సబ్ ఇన్‌స్పెక్టర్ గా ఎస్.కె.ఎం హుస్సేన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు పులివెందుల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హుస్సేన్ బదిలీలలో భాగంగా సుండుపల్లెకు రావడం జరిగిందన్నారు. అలాగే మండల పరిస్థితులపై ఆరా తీశారు. మండలంలో ప్రధాన సమస్యలను అడిగి తెలుసు కున్నారు, ఇసుక, మట్టి అక్రమ రవాణా, ఎర్రచందనం అక్రమ రవాణా,నాటు సారా, పేకాట, కోడిపందాలు, అంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరిం చారు. ఏవైనా సమాచారం తెలిస్తే తనకు తెలియజేయాలని అన్నారు.

నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని కేశాపురం సమీపం లో గల యానాది కాలనీలో ఉన్న కుటుంబాలకు అభివృద్ధి, అదేవిధంగా ప్రతి ఒక్కరు విద్య వైపు దృష్టి పెట్టాలని పిల్లలను మంచిగా చదివించి ఉద్యోగం అందుకునే విధంగా కృషి చేయాలని పలు సూచనలను వారి కుటుంబాలకు సూచించారు. నిరుపేదలకు వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేటి యుగంలో నాగరికత వైపు పయనించాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకొని తమ సమస్యల్ని అధికారులకు, నాయకులకు తెలియజేసుకోవాలని పేర్కొన్నారు. నిరుపేద లకు తమ సంస్థ అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తుముల రామతులసీ, సీఎ జయరాం, టి.హరి పాల్గొన్నారు.

కలగానే మిగిలిన 30 పడకల ఆసుపత్రి..!

తాయిలాలకే పరిమితమైన హామీలు- ఎన్నికల సమయంలో అభివృద్ధి పాట-తర్వాత శూన్యం

సరైన వైద్యం అందక ప్రజలకు ఇక్కట్లు

విశాలాంధ్ర-సుండుపల్లె : సుండు పల్లె మండలం ఓ మారుమూల ప్రాంతం సుమారు లక్షకు పైగా జనాభా కలిగిన ఉన్నా మండలంలో సరైన వైద్యం అందక నిరుపేద కుటుంబాలు వందలు వేల రూపాయలు వెచ్చించి ప్రైవేటు వైద్యం పొందాల్సిన దయనీయ పరిస్థితి ఈ మండలంలో దాపరించింది.ఓవైపు మెడి కల్ మాఫియా ప్రజల రక్తాన్ని జలగల్లా పీల్చేస్తున్నారు. 15 గ్రామపంచా యతీలలో 261 పల్లెల నుండి ప్రజలు నిరంతరం మండల కేంద్రానికి పలు రోగాలతో వచ్చే పరిస్థితి ఉన్నా ప్రభుత్వ వైద్యం రోగులకు అందని ద్రాక్షలా మారిందని మండల ప్రజలు లబోదిబోమంటున్నారు. 2014 ఎన్నికల అనంతరం మండలంలోని పలువురు మండల నాయకులతో కలిసి ప్రభుత్వ వైద్యశాలలో సమావేశాలు నిర్వహించిన ప్రతిసారి ఓట్లు కోసం ప్రజా ప్రతినిధులు శాలువాలతో సన్మానాలు చేయించుకొని కేవలం ఓట్లు దండుకు నేందుకు మాత్రమే ప్రజలకు ఉచిత హామీలు కురిపించి కల్లు బొల్లి కబుర్లు చెప్పి ఏరు దాటాక తెప్ప తగలేసినట్లు అయింది రాజకీయ నాయకుల పరిస్థితి ఎన్నికల సమయంలో అభివృద్ధి పాట గెలిచిన తర్వాత అభివృద్ధి శూన్యం ఇది ఇలా ఉంటే 30 పడకల ఆసుపత్రి మండల ప్రజలకు కలగానే మిగిలిపోయింది. సుండుపల్లెలో నేడో.. రేపో.. 30 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేస్తామని చెప్పడం తప్ప హామీలను నెరవేర్చిన పాపాన పోలేదని మండల ప్రజలు వాపోతున్నారు. మళ్లీ 2019 ఎన్నికల సమయంలో ఎంపీ మిధున్ రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డిలు 30 పడకల ఆసుపత్రిని వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తామని చెప్పిన మాటలు నేటికీ నీటిపై రాతల్లానే మిగిలాయి. వేలమంది శ్రేయస్సు కోసం 30 పడకల ఆసుపత్రిగా నవీకరణ చెయ్యాలని అలాగే ఆసుపత్రిలో కనీసం ప్రసవాలు జరిగిన కూడా తల్లి బిడ్డతో పాటు ఇతర రోగులు ఉండలేని దయనీయ పరిస్థితిలో సుండుపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొంది. అయితే మళ్లీ 2024 ఎన్నికలు సమీపిస్తున్నాయి,మళ్లీ వచ్చి అవే హామీలు గుప్పించి జనాల ఓట్లు దండుకునే ప్రయత్నం చేయడం తప్ప ఇంకేమీ లేదని మండల ప్రజలు బహిర్గతంగా మాట్లాడుకుంటున్నారు.30 పడకల ఆసుపత్రి మంజూరు అయి పూర్తి అయితే మారుమూల మండ లంలోని నిరుపేద కుటుంబాలకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుంది. సరైన వైద్యం అందక అనేకమం ది ప్రాణాలు కోల్పోవాల్సిన దయనీయ పరిస్థితి ఏర్ప డింది. అత్యవసర సేవలు అవసరమైతే ఇక్కడి నుండి కడప,తిరుపతి, తమిళనాడు, బెంగళూరు, వంటి సుదూర ప్రాంతాల కు వెళ్లేలోపు రోగులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి, గర్భవతులకు ప్రసవం చేయించాలన్న కనీస వసతులు కూడా లేకపోవడం దౌర్భాగ్యం అని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా 30 పడకల ఆసుపత్రిగా సుండుపల్లె ప్రాథమిక వైద్య కేంద్రానికి శంకుస్థాపన చేయాలని మండల ప్రజలు కోరు తున్నారు. వసతులు కూడా లేవు.మండల నలు మూలల నుండి రోగులు వస్తారు, నిత్యం రద్దీగా ఉం టుంది,30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తే మం డల ప్రజలందరికీ మెరుగైన వైద్యం 24/7 అందుతుంది.

సేమ్ టు సేమ్ ..వచ్చారు... వెళ్లారు

విశాలాంధ్ర - చెన్నూరు : చెన్నూరులోని మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు ప్రజా ప్రతినిధులు వచ్చారు వెళ్లారు. షరా మామూలే గత మూడు నెలల కిందట, అంతకుముందు జరిగిన సమావేశాలలో ఏమి మాట్లాడారో ఏమి చెప్పారో అదే చెప్పారు అదే మాట్లాడారు సేమ్ టు సేమ్. మంగళవారం చెన్నూరులో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. అధికారులు ప్రజాప్రతినిధులు మాట్లాడారు. ఏదో చెప్పాలి అన్న రీతిలో మాట్లాడారే తప్ప సమస్యలపై స్పందించడం కాని గ్రామంలో చేయాల్సిన పనుల గురించి కానీ ఏమి మాట్లాడలేదు ఏదో మాట్లాడాము అన్న రీతిలోనే సమావేశా న్ని ముగించారు. ప్రజా సమస్యలపై కానీ, జాతీయ రహదారి సమస్యలపై కానీ, జాతీయ రహదారి విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితులకు ఇంటి స్థలాల విషయం కానీ, ఏమీ మాట్లాడలేదు. ఏదో సమావేశానికి వచ్చాము వెళ్ళాము అన్న రీతిలో జరిగింది. ఎలక్షన్లు సమీపిస్తున్న తరుణంలో ఏ ప్రజాప్రతినిధికి గాని ఇంట్రెస్ట్ లేదన్నట్లు ప్రవర్తించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి (చిన్న), రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ రామన శ్రీలక్ష్మి, సొసైటీ సంఘం అధ్యక్షుడు అల్లి శ్రీరామమూర్తి, ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ, డిప్యూటీ తహసిల్దార్ వెంకటరమణ, మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్ఐ అనిల్‌కుమార్‌ను కలిసిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురం ఎస్ఐ అనిల్‌కుమార్‌ను మంగళవారం పులివెందులకు చెందిన వైసీపీ నాయకులు టెంకాయల రాము, సూరి, ఖగేశ్వర్, ఎమ్మార్పీఎస్ నాయకులు గంగరాజు, రఘులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల ఆయన సింహాద్రిపురం స్టేషన్ ఎస్ఐగా అనిల్‌కుమార్ బాధ్యతలు చేపట్టిన విషయం విధితమే. ఈ సందర్భంగా వారు ఎస్ఐని సత్కరించారు. బదిలీల లో భాగంగా అనిల్‌కుమార్ ఇక్కడ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించడం ఆనందంగా ఉందని వారు వెల్లడించారు.

గర్భవతుల వివరాలను నమోదు చేయాలి

విశాలాంధ్ర-పులివెందుల: గర్భందాల్సిన స్త్రీల వివరాలను నమోదు చేయాలని డెమో భారతి కోరారు. సింహాద్రిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ యల్లా కుమార్ ఆధ్వర్యంలో ఆశాడే సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గర్భందాల్సిన వివరాలను సేకరించడంతో పాటు వారు ఏ స్కాన్ సెంటరుకు వెళుతున్నారు. లేదా ఏదైనా అబార్షన్ చేయించుకున్నారా అన్న అంశాలపై ఆశాలు ఆరా తీయాలన్నారు. ఇలాంటి విషయాలల్లో ప్రతి ఆశ లాగిన్ అవ్వాలని తెలిపారు. డిప్యూటీ డెమో రమణమ్మ మాట్లాడుతూ గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగనిర్ధారణ చట్టవ్యతిరేకమన్నారు. గర్భస్థ చట్టం గురించి వివరించారు. ఈ చట్టం ప్రకారం గర్భిణీ స్త్రీ అయినా ఆసుపత్రికి వెళ్లి స్కాన్ చేయించుకు నేటప్పుడు ఆడ లేదా మగ గురించి డాక్టరును అడిగినప్పుడు ఆడమగ అన్న విషయాలు తెలుసుకోకూడదన్నారు. అడిగిన వారికి అలా తెలిపిన స్కాన్ సెంటరు యజమాన్యానికి మొదటిసారి తప్పి దముంగా రూ.10 వేలు జరి మానా, మూడేళ్ల జైలుశిక్ష ఉంటుం దన్నా రు. రెండోసారి చెబితే రూ.50వేలు జరిమానాతో పాటు ఐదేళ్ల జైలుశిక్ష కూడా విధిస్తారని రమణమ్మ తెలియ జేశారు. అంతేగాక ఆసు పత్రిని మూసివేస్తారని వెల్లడించా రు. ఈ మధ్యకాలంలో ఆడపిల్లల సంఖ్య తగ్గుతున్న నేపథ్యంలో జిల్లాలోని ప్రోగ్రామ్ అధికారులు, పోలీస్‌శాఖ, ఐసిడిఎస్ కలిసి స్కాన్ సెంటర్లను ఆన్‌లైన్ చేస్తున్నారని వివరించారు. డాక్టర్ యల్లాకుమార్ మాట్లాడుతూ వచ్చేనెల 3,4,5 తేదీలలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఆ మేరకు పల్స్‌పోలియో కార్యక్రమం సందర్భంగా తీసుకోవాల్సిన అంశాలపై ఆసుపత్రి వైద్యసిబ్బంది, సిహెచ్ఒలకు, వైద్యసిబ్బంది ఆశా వర్కర్స్‌కు పూర్తి వివరాలను వెల్లడించారు.

అర్బన్ ఎస్ఐగా శంకర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెం దుల అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా శంకర్ రెడ్డి మంగళవారం బాధ్యత ల ను స్వీకరించా రు. ఇక్కడ ఎస్ఐగా చేస్తున్న ఎస్ఐ బదిలీ నేపథ్యం లో ఆయన ఆ మేరకు బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లా డు తూ అసాంఘిక కార్యకలాపాలను రూపుమా పడమే తమ కర్తవ్యమన్నా రు. ఉన్నత స్థాయి అధికా రుల ఆదేశా లను పాటించి శాంతిభద్ర తల పర్య వేక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.